Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

PRAJA TELEVISION
The People's Favour

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 303 | హైదరాబాద్ | శుక్రవారం 18 సెప్టెంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# ఎమ్మెల్సీ ఎన్నికలకు కసరత్తు



## ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్ వచ్చే ఏడాది ఎన్నికలు

**(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)**

తెలంగాణలో త్వరలో ఖాళీ కాబోతున్న వరంగల్- ఖమ్మం-నల్గొండ, మహబూబ్ నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల భర్తీ కోసం ఈసీ కసరత్తు మొదలు పెట్టింది. ఈ రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు నూతన ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గురువారం విడుదల చేశారు. ఈ నియోజకవర్గాల స్థానాల గడువు మార్చి 2027తో ముగియనుండటంతో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొత్తగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయనున్నారు. 1 నవంబర్ 2026ను అర్హత తేదీగా పరిగణనలోకి తీసుకుని ఈ ప్రక్రియను చేపట్టనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా లిహైదరాబాద్ - రంగారెడ్డి - మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సురభి వాణి దేవీ, వరంగల్- ఖమ్మం- నల్గొండ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న తీన్మార్ మల్లన్న పదవీ కాలం వచ్చే మార్చితో ముగియనుంది.

### పాత ఓటర్లు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందే..

గత ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారు కూడా ఈసారి కొత్తగా నమూనా ఫారమ్-18 (ఖీశీతీఎ-18) ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవడం తప్పనిసరి అని ఈసీ స్పష్టం చేసింది. పాత ఓటరు జాబితా ఆధారంగా నేరుగా పేరు నమోదు చేయబడదని స్పష్టం చేసింది. దరఖాస్తుతో పాటు అవసరమైన విద్యా అర్హత సర్టిఫికెట్ల ధ్రువీకరించిన కాపీలను జతచేయాల్సి ఉంటుంది. అర్హులైన పట్టభద్రులు జజూా అధికారిక వెబ్‌సైట్ https://ceotelangana.nic.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. లేదా నిర్ణీత ఫారమ్‌ను పూర్తి చేసి అవసరమైన పత్రాలతో ERO / AERO / డెసిగ్నేటెడ్ అధికారులకు నేరుగా కానీ, పోస్ట్ ద్వారా కానీ అందజేయవచ్చని సీఈఓ కార్యాలయం తెలిపింది.

### ఓటరు జాబితా షెడ్యూల్...

**పబ్లిక్ నోటీసు విడుదల:** 28 సెప్టెంబర్2026

- ఫారమ్-18 దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: 6 నవంబర్ 2026
- డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రచురణ: 25 నవంబర్ 2026
- అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ: 25 నవంబర్ 2026 నుండి 10 డిసెంబర్ 2026 వరకు
- తుది ఓటర్ల జాబితా ప్రచురణ: 30 డిసెంబర్ 2026



# దేశ సేవకు అంకితమైనస్ఫూర్తి దాత మోదీ

## కొనియాడిన బీజేపీ శ్రేణులు

- ప్రధానమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు
- తెలియజేసిన కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు
- మోదీని అవిశ్రాంత కృషి, త్యాగం, దూరదృష్టికి ప్రతీక: అమిత్ షా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17 (ప్రజాతీర్పు)**

ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. కేంద్ర మంత్రులు, బీజేపీ సీనియర్ నేతలు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని, అభివృద్ధి,

-2వ పేజీలో

# చేజారుతోందా?

## బీఆర్ఎస్ వ్యూహంలో కాంగ్రెస్

**అతి చేసి చేటు చేసుకుంటున్న పార్టీ.. గులాబీలకు సానుకూలంగా మారే అవకాశం**

**తాజా ఫాంహౌస్ వ్యవహారంలోనూ తప్పటడుగు.. పలు వేదికలపై వెయ్యి ఎకరాలన్న సీఎం**

**అసెంబ్లీ సాక్షిగా 67 ఎకరాలని ప్రకటన**

తెలంగాణ రాజకీయాలు బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అన్న చందంగా సాగుతున్నాయి. వ్యూహాలు.. ప్రతివ్యూహాలు.. ఎత్తులు పై ఎత్తులు వేస్తూ ఎవరికి వారు పట్టు సాధించాలని భావిస్తున్నారు. అయితే, ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు పరిశీలిస్తే ఓ సంఘటనలో బీఆర్ఎస్.. మరో ఉదంతంలో కాంగ్రెస్‌లకు మైలేజీ దక్కింది. అయితే, దానిని సద్వినియోగం చేసుకోవడంలో అధికార కాంగ్రెస్ పార్టీ విఫలం అవుతుందా? ఆ పార్టీ చేస్తున్న అతి వల్ల రావాల్సిన మైలేజీ రాకపోగా, ప్రత్యర్థులకు అస్త్రంగా మారుతుందా అన్న చర్చ జరుగుతోంది.



**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

కాంగ్రెస్‌కు అయాచితంగా భారీ పొలిటికల్ అడ్వాంటేజ్ దక్కినప్పటికీ.. ఆ తర్వాత సాగుతున్న పరిణామాలు ఆ పైచేయిని చేజేతులా పోగొట్టుకునే దిశగా సాగుతున్నాయి.

**అసెంబ్లీ గేట్ల వద్ద.. :** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డి చేసినట్లుగా వచ్చిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ చాలా తెలివిగా దళిత ఆత్మగౌరవ పోరాటంగా మలిచింది. ఒక రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత నేతను అవమానించారంటూ అధికార పక్షం సంధించిన అస్త్రం బీఆర్ఎస్‌ను పూర్తిగా ఆత్మరక్షణలోకి నెట్టింది. అసెంబ్లీలో 22 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్, సభలో ఆమోదించిన తీర్మానాలు, ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వైపు దండోరా మోగిస్తూ సాగిన నిరసనలతో రాజకీయంగా రావాల్సినంత మైలేజ్ కాంగ్రెస్ ఖాతాలోకి చేరింది. కాంగ్రెస్ ఇక్కడితో ఆగి ఉంటే.. నైతికంగా, రాజకీయంగా మంచి పేరు వచ్చి ఉండేది. కానీ, ఈ వ్యవహారాన్ని సాగదీసి తెగేదాకా లాగడమే కాంగ్రెస్ వ్యూహకర్తల అతి పెద్ద వైఫల్యంగా కనిపిస్తోంది. సాధారణంగా సభా ప్రాంగణంలో జరిగే నిరసనలు, వాగ్వాదాలను రాజకీయంగా ఎదుర్కోవాలి లేదా ప్రివిలేజ్ కమిటీలు, చైర్మన్, స్పీకర్ విచారణల పరిధిలో క్రమశిక్షణా చర్యలతో ముగించాలి. కానీ ఏకంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయించి, ఇద్దరు ఎమ్మెల్సీలను తెల్లవారుజామునే అరెస్ట్ చేయించడం.. కేటీఆర్, హరీశ్‌రావు సహా ముఖ్య నేతలపై, పోలీసులతో ఫిర్యాదులు చేయించి కేసులు బనాయించడం ద్వారా

-2వ పేజీలో



# మీ.. మా ఆస్తులపై విచారణకు సిద్ధమా?

## కేసీఆర్, మీరు పుట్టినప్పటి నుంచీ కుటుంబ ఆస్తుల లెక్కలు తీద్దాం

- హైకోర్టు లేదా సుప్రీంకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ జరిపిద్దాం
- అసత్యాలతో అసెంబ్లీ పవిత్రతకు భంగం కలిగించారంటూ ధ్వజం
- సీఎం రేవంత్‌రెడ్డికి.. కేటీఆర్ సవాల్

**హైదరాబాద్, సెప్టెంబరు 17 (ప్రజాతీర్పు)**

భారాస అధినేత కేసీఆర్ పుట్టిన 1954 నుంచి నేటి వరకు.. అదేవిధంగా మీరు (సీఎం రేవంత్‌రెడ్డి) పుట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు.. ఇరు కుటుంబాల ఆస్తులపై హైకోర్టు లేదా సుప్రీంకోర్టు సిటింగ్ జడ్జితో సమగ్ర విచారణకు తాము సిద్ధంగా ఉన్నామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టంచేశారు. తమకు న్యాయవ్యవస్థపై

-2వ పేజీలో



# రష్యాపై ఆంక్షలు

## చైనా, భారత్‌లపై భారీ టారిఫ్‌ల వడ్డన

**బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభ ఓకే**

**వాషింగ్టన్, సెప్టెంబరు 17**

రష్యాపై ఆంక్షలు విధించే అధికారాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు కట్టబెట్టే బిల్లుకు ఆ దేశ ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోళ్లు చేస్తున్న భారత్, చైనాలపై భారీ

-2వ పేజీలో




# నాటి అసంఖ్యాక సవాళ్లకు హైదరాబాద్ చరిత్ర ప్రతిబింబం

## ఇదో రాజనీతిజ్ఞత, ధైర్యం, త్యాగాల గాథ

- దేశ స్వాతంత్ర్యోద్యమంలో ఓ కీలక ఘట్టానికి ముగింపు
- ప్రజా ఉద్యమంలో విద్యార్థులు, మేధావులు, సామాన్య పౌరుల భాగస్వామ్యం
- జాతీయ సమగ్రతకు బాటలు వేయాల్సిన ఆవశ్యకతను ఈ ఘట్టం గుర్తుచేస్తుంది
- హైదరాబాద్ విమోచన దినోత్సవంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్
- ఇది స్వాతంత్ర్య దినోత్సవం కాదు.. సంకల్ప దినోత్సవం: కేంద్రమంత్రి

-2లో

# పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణ

## ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందాం: సీఎం రేవంత్‌రెడ్డి

- అమరుల త్యాగాలతో రాష్ట్రాన్ని సాధించుకున్నాం
- ఆ చరిత్ర, ఉద్యమాల ఫలాలు ప్రజల్లో కనిపించాలి
- రైతుకు భరోసా ఉండాలి.. మహిళలు ఆర్థికంగా ఎదగాలి
- పేద బిడ్డకు మంచి చదువు, మంచి వైద్యం అందాలి
- యువతకు ప్రపంచంతో పోటీ పడే అవకాశాలు రావాలి

-2లో





# ఘాటెక్కిన ఉల్లి! భగ్గుమంటున్న ధర

## సరఫరా తగ్గుదలతో రాష్ట్రంలో భగ్గుమంటున్న ధర

- కిలో రూ. 60, తెల్ల ఉల్లి రూ. 100
- గతేడాది సెప్టెంబర్‌తో పోలిస్తే దాదాపు 94 శాతం ధరల పెరుగుదల
- వర్షాల్లేక నాసిక్, కర్నూలులో ఉల్లి పంట దిగుబడి తగ్గడమే ప్రధాన కారణం
- మరో నెల దాకా ఇదే పరిస్థితి తప్పదంటున్న మార్కెట్ వర్గాలు

-2లో

## నాటి అసంఖ్యాక సవాళ్లకు

# హైదరాబాద్ చరిత్ర ప్రతిబింబం

- గజేంద్రసింగ్ షెకావత్
- జాతీయ చరిత్రలో అత్యంత విశిష్టమైన రోజు: గవర్నర్ శివప్రతాప్ శుక్లా

హైదరాబాద్, సెప్టెంబరు 17 (ప్రజాతీర్పు)

విభిన్న రాజకీయ పరిస్థితుల నడుమ ఎన్నో సంఘర్షణలకు గురైన ప్రజలను ఏకతాటి పైకి తేవడంలో ఒక నవ స్వతంత్ర దేశం ఎదుర్కొన్న అసంఖ్యాక సవాళ్లను హైదరాబాద్ చరిత్ర ప్రతిబింబిస్తుందని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చెప్పారు. ఈ పరిణామాలను రాజనీతిజ్ఞత, ధైర్యం, త్యాగాల గాథగా ఆయన అభివర్ణించారు. ప్రతి పౌరుడికీ సమాన స్థాయినిచ్చే రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య సౌధం నిర్మించే దిశగా నిరంతర, బృహత్తర ప్రక్రియ కొనసాగిందని అన్నారు. హైదరాబాద్ విమోచన నేపథ్యంలో సాగిన ప్రజా ఉద్యమాన్ని ఆయన కొనియాడారు. ఆనాడు విద్యార్థులు, మేధావులు, రచయితలు, సామాజిక, రాజకీయ కార్యకర్తలు, రైతులు సహా సామాన్య పౌరులు కూడా ఈ పోరాటంలో భాగస్వాములయ్యారని గుర్తు చేశారు. ఈ క్రమంలో అనేకమంది కఠిన కారాగార వాసం, హింస, అంతులేని వ్యక్తిగత కష్టనష్టాలకు గురయ్యారని తెలిపారు. రామ్‌జీ గోండ్, తుర్రేబాజ్ ఖాన్, కొమురం భీమ్ వంటి దేశభక్తులకు ఈ సందర్భంగా ఆయన నివాళులర్పించారు. గురువారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన 79వ హైదరాబాద్ విమోచన దినోత్సవంలో రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

### ఏకీకృత సమైక్య భారత్‌కు పటేల్ పునాది

'స్వతంత్ర భారత చరిత్రలో ఓ కీలక ఘట్టానికి హైదరాబాద్ సంస్థాన విమోచనం ముగింపు పలికింది. జాతీయ సమగ్రత, సార్వజనీనతకు బాటలు వేయాల్సిన ఆవశ్యకతను ఈ ఘట్టం మనకు గుర్తుచేస్తుంది. ఈ సంస్థాన విమోచనం ద్వారా బలమైన, ఏకీకృత సమైక్య భారత దేశానికి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢమైన పునాది వేశారు. దేశ ఐక్యత కోసం పౌరులందరూ ఒకే రీతిలో ఉండాల్సిన అవసరం లేదు. భిన్న భాషలు, విభిన్న సంప్రదాయాలు, విశ్వాసాలు గలవారై ఉండవచ్చు. అదేవిధంగా భిన్న రాజకీయ అభిప్రాయాల గలవారూ ఉండొచ్చు. అంతిమంగా రాజ్యాంగం, సార్వొకమాధికారం ప్రజలకే చెందుతాయన్న వాస్తవమే వారిని ఏకతాటిపై నిలుపుతుంది. నేటి వేడుక ఒక చారిత్రక తేదీ సంస్మరణకు మాత్రమే పరిమితం కాబోదు. ఇది భారత ప్రగతి ప్రస్థానాన్ని, దేశ సమైక్యతను సమున్నతంగా నిలిపే విలువలను గుర్తుచేసే సందర్భం.

### కేంద్ర బలగాల కీలక పాత్ర

19471948 మధ్యకాలంలో దేశ నిర్మాణంలో కేంద్ర బలగాలు ఎంతో కృషి చేశాయి. నక్సల్ రహిత భారత్, ప్రతి రాష్ట్రం ప్రశాంతంగా శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఉండాలన్నది ప్రధాని మోదీ లక్ష్యం.. విజన్. ఇందులో భాగంగా నక్సలిజం నిర్మూలనలో కూడా ఈ బలగాలు ఎంతో కీలక పాత్ర పోషించాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో, పర్యవేక్షణలో వామపక్ష తీవ్రవాదమైన నక్సలిజం దేశంలో అంతమైంది. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజం పూర్తిగా కనుమరుగైన తర్వాత ఎంతో అభివృద్ధి జరుగుతోంది. రాష్ట్రంలోని యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. స్వాతంత్ర్య పోరాటంలో గాన్ధీజీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారు. తర్వాత సంస్థానాల ఏకీకరణకు పటేల్ ఎనలేని కృషి చేశారు. తదుపరి తరంలో నేడు 'వికసిత భారత్2047'దిశగా ప్రస్థానానికి ప్రధాని మోదీ సమర్థ సారథ్యం వహిస్తున్నారు..'అని ఉప రాష్ట్రపతి చెప్పారు.

### హైదరాబాద్‌కు, జోద్‌పూర్‌కు మధ్య అనుబంధం: షెకావత్

కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ మాట్లాడుతూ.. 'ఇది కేవలం స్వాతంత్ర్య దినోత్సవం కాదు..సంకల్ప దినోత్సవం. జాతీయ ఏకతా దినం. హైదరాబాద్ విమోచన దినోత్సవం నుంచి ప్రేరణ పొంది సంకల్పబద్ధంగా ముందుకు సాగి, దేశం వికసిత్ భారత్ వైపు సాగేందుకు సంకల్పం ఉపకరిస్తుంది. దేశంలో అంతే ముఖ్యమైన పరివర్తన ఇప్పుడు మోదీ నేతృత్వంలో సాగుతోంది. సర్దార్ పటేల్ సాహసోపేత 'ఆపరేషన్ పోలో'అన్యాయంపై న్యాయం సాధించిన విజయం. ఇందులో నా స్వస్థలం జ్యోద్‌పూర్‌కు చెందిన సైనిక యోధులు, మా పూర్వీకులు, కుటుంబీకులు కూడా పాల్గొనడం నాకెంతో గర్వకారణం. ఆ విధంగా హైదరాబాద్‌కు జ్యోద్‌పూర్‌కు మధ్య విడదీయరాని బంధం ఉంది. నేను ఇక్కడికి జోద్‌పూర్ ప్రతినిధిగా వచ్చా..'అని షెకావత్ అన్నారు. గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగిస్తూ..జాతీయ చరిత్రలో హైదరాబాద్ విమోచన అత్యంత విశిష్టమైన, చారిత్రాత్మక దినమని చెప్పారు. నాటి పోరాటాలు, పూర్వీకులు పడిన కష్టానష్టాలు, బలిదానాలను నేటి యువత అర్థం చేసుకుని.. ఆ అనుభవాలు, వీరసైనికుల పోరాటం, త్యాగాల పునాదిగా వికసిత్ తెలంగాణ తద్వారా వికసిత్ భారత్ సాధన దిశగా పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

### వాళ్లెందుకు పోరాడాల్సి వచ్చింది: కిషన్‌రెడ్డి

'నిజాం మంచి వాడని పాలకులు అంటున్నారు. అద్భుతమైన పాలన అందించి ఉంటే వందేమాతరం రామచంద్రరావు, భాగ్యరెడ్డి వర్మ, కొమరం భీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య వంటి ఎంతోమంది మహానుభావులు నిజాం అణచివేతకు వ్యతిరేకంగా ఎందుకు పోరాడాల్సి వచ్చింది?..'అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా నిజాంను కీర్తించిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి చెందిన కొందరు నేతలు నిజాం గొప్పోడనే పరిస్థితి రావడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రంలో రజాకర్ల అఘాయిత్యాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

### జాతీయ జెండా ఆవిష్కరించిన ఉప రాష్ట్రపతి

తొలుత పోలీస్ అమరవీరుల స్మృతి స్థూపం వద్ద ఉప రాష్ట్రపతి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. కేంద్ర బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాగా కేంద్ర బలగాలకు సంబంధించిన 10 బృందాలు డప్పు, డోలు, కోలాటం, గుస్సాడి, శివసత్తులు, లంబాడీ, బతుకమ్మ, పేరిణి శివతాండవం కళా, నృత్యరూపాల ప్రదర్శించాయి. ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టులో పలువురు నేతలు, అధికారులు ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికారు.

# చేజారుతోందా?

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారం అతి రాజకీయ పగగా మారిపోయింది.

ఎర్రవెల్లి భూములు.. : కాంగ్రెస్ ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిందే బీఆర్ఎస్‌పై, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై చేసిన పదునైన విమర్శలు. అందులో ముఖ్యమైనది వెయ్యి ఎకరాల్లో ఫాం హౌస్ అనేది ప్రధానమైనది. ఎన్నికలకు ముందు, ఆ తర్వాత పలు వేదికలపై ఆయన ఇదే విషయాన్ని ఉటంకించారు. వెయ్యి ఎకరాల ఫాం హౌస్ అంటూ పదేపదే చెప్పారు. అయితే, తాజాగా 22ఏపై అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్ ఫాంహౌస్ భూములు 60 ఎకరాల పైచిలుకేనని ప్రకటించారు. దీంతో ఇన్నాళ్లు ఆయన చెప్పిన మాటలన్నీ తప్పేనని ఆయనే స్వయంగా చెప్పినట్లు అయ్యింది. మరో పక్క బీఆర్ఎస్ ఈ అంశాన్ని హైలెట్ చేస్తోంది. గతంలో వెయ్యి ఎకరాలు అన్న సీఎం ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా 60 ఎకరాల పైచిలుకేనని చెప్పడం ఆయన ఇన్నాళ్లు చేసిన.. మాజీ సీఎంపై చేసిన ఆరోపణలన్నీ తప్పేనని అంటోంది. అంతేకాకుండా కేసీఆర్ కుటుంబం వద్ద ఉన్న భూములన్నీ దశాబ్దాల క్రితం చట్టబద్ధంగా కొనుగోలు చేసినవేనని, వాటిని కేవలం వ్యవసాయ అవసరాల కోసమే ఉపయోగిస్తున్నామని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తన పరిపాలనా వైఫల్యాలు, 22ఏ డిజిటలైజేషన్ లోపాలను కప్పిపుచ్చుకోవడానికే ఈ డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరతీసిందని మండిపడుతోంది. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి భూసేకరణ జరగలేదని, విచారణను ఎదుర్కొనేందుకు తాము సిద్ధమని సవాల్ విసురుతోంది.

## కేటీఆర్ కౌంటర్..



కాంగ్రెస్ సర్కారు తీసుకొచ్చిన కొత్త భూమి చట్టం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన విమర్శలకు గట్టి కౌంటర్ ఇచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కేవలం లక్షల కోట్ల రూపాయల భూదోపిడికి పాల్పడేందుకే ధరణిని మూసివేసి భూభారతిని తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ నిప్పులు చెరిగారు కేటీఆర్. గతంలో కేసీఆర్ ఫామ్ హౌస్ వెయ్యి ఎకరాలు అని తప్పుడు ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి నిన్నటి అసెంబ్లీలో వందల ఎకరాలు అని లెక్కలతో సహా చెప్పడం చూస్తే వాళ్ల నిజాయితీ ఎంటో తెలిసిపోయిందన్నారు. రేవంత్ రెడ్డి చేసిన తప్పుడు ప్రచారానికి కేసీఆర్‌కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక పొంగులేటి కొడుకుకి చెందిన భూములను డైవర్ట్ చేయడానికి బీఆర్ఎస్ నేతలు, కేసీఆర్ ఫామ్ హౌస్ భూమి పేరుతో తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని మండిపడ్డారు కేటీఆర్. అంతే కాదు గోడలపై రాతలు రాసుకునే రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్‌లో ప్యాలెస్ ఎలా వచ్చిందో చెప్పాలని వ్యక్తిగత విమర్శలకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై బురద చల్లి తప్పించుకోవాలని చూస్తోందని అయినా 22ఏ పై వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# ఘాటెక్కిన ఉల్లి! భగ్గుమంటున్న ధర

హైదరాబాద్, సెప్టెంబరు 17 (ప్రజాతీర్పు)

తెలంగాణలో ఉల్లి ధరలు భగ్గుమంటున్నాయి. దేశవ్యాప్తంగా సరఫరా తగ్గుదల నేపథ్యంలో రాష్ట్రంలోనూ ఉల్లి ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. హైదరాబాద్‌లో జూలైలో కిలో రూ. 20 పలికిన ఉల్లి.. ప్రస్తుతం రూ. 60కి చేరింది. ఇక తెల్ల ఉల్లి కిలో రూ.100 మార్కుకు చేరుకుంది. మంచిర్యాలలో నెల రోజుల వ్యవధిలో రూ. 30 నుంచి రూ. 70కి పెరిగింది. మలక్‌పేటలోని హోల్‌సేల్ మార్కెట్ అయిన గంజ్ మార్కెట్‌లో క్వింటాల్ ఉల్లి రూ. 5,200 నుంచి రూ. 5,500 దాకా పలుకు తోంది. మలక్‌పేట మార్కెట్‌కు గతేడాది ఆగస్టులో 2,54, 120 క్వింటాళ్ల ఉల్లి వస్తే ఈ ఏడాది 1,99,686 క్విం టాళ్లే వచ్చాయి. రోజూ 25 వేల బస్తాలకు బదులు 15 వేల బస్తాలే వస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఉల్లిపాయల సగటు రిటైల్ ధర సెప్టెంబర్ 16న కిలోకు రూ. 53. 84గా నమోదైంది. గతేడాది అదే రోజున కిలో ధర రూ. 27.71గానే ఉండేది. అంటే ఏడాది వ్యవధిలో ఉల్లి సగటు చిల్లర ధర దాదాపు 94% పెరిగింది. ఈ ఖరీఫ్ సీజన్‌లో దేశంలోని ప్రధాన ఉల్లి సాగు ప్రాంతాలైన మహా రాష్ట్రలోని నాసిక్, ఏపీలోని కర్నూలుతోపాటు కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవ కపోవడం వల్ల దిగుబడి తగ్గింది. దీనికితోడు గత రబీ సీజన్‌లో అధిక తేమ వల్ల నిల్వ ఉంచిన పంట సైతం దెబ్బతిన్నది.

# పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణ

## ప్రజా పాలన దినోత్సవాల్లో ముఖ్యమంత్రి ప్రసంగం

హైదరాబాద్, సెప్టెంబరు 17 (ప్రజాతీర్పు)

అభివృద్ధి, సంక్షేమంతోపాటు ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం ప్రజా పాలనకు పునాదులని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 'సెప్టెంబర్ 17 మనకు గతాన్ని మాత్రమే గుర్తు చేసే రోజు కాదు. మన బాధ్యతను కూడా గుర్తు చేసే రోజు. నిజాం రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక ఘట్టం. సకల జనుల ఉద్యమం, ఎన్నో పోరాటాలు, అమరుల త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ఇప్పుడు ఆ చరిత్ర, ఆ ఉద్యమాల ఫలాలు ప్రజల జీవితాల్లో కనిపించాలి. రైతుకు భరోసా ఉండాలి. మహిళలు ఆర్థికంగా ఎదగాలి. అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలి. పేద బిడ్డకు మంచి చదువు, మంచి వైద్యం అందాలి. యువతకు ప్రపంచంతో పోటీ పడే అవకాశాలు రావాలి. అభివృద్ధి రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికీ చేరాలి. చరిత్రను మరిచిపోం. చరిత్ర దగ్గరే ఆగిపోం. ఆ పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మించుకుందాం. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల భాగస్వామ్యంతో... తెలంగాణను ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందాం'అని అన్నారు.

నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో గురువారం జరిగిన ప్రజా పాలన దినోత్సవాల్లో ముఖ్యమంత్రి మువ్వన్నెల జెండా ఎగురవేశారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులందరికీ ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తరతరాల అణిచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు పుట్టినిల్లు తెలంగాణ అని గుర్తుచేశారు. అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల ఎప్పటికప్పుడు ప్రజా చైతన్యాన్ని రగిలించిందన్నారు. సమ్మక్కసారలమ్మల పోరాటం నుంచి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, అలాగే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు అన్యాయాన్ని ఎదిరించడం ఈ గడ్డ స్వభావం అని కితాబిచ్చారు. ఆ సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందన్నారు.

### నిజాం పాలనలో పురోగతి..

'భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. కానీ అప్పటి హైదరాబాద్ రాష్ట్రం నిజాం పాలనలోనే కొనసాగింది. నిజాం పాలనలో హైదరాబాద్ పారిశ్రామిక, వ్యవసాయ, విద్య, వైద్య రంగాల్లో పురోగతి సాధించింది. నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచస్థాయి గుర్తింపును అందుకుంది. అదే సమయంలో గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరి, అణిచివేత తీవ్రంగా ఉండేది. చివరి దశలో రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను కల్లోలపరిచాయి. భారతదేశంలో అంతర్భాగం కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలపడింది. రావి నారాయణరెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి, అనభేరి ప్రభాకర్‌రావు, చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం వంటి ఎందరో యోధులు పోరాటాలకు నాయకత్వం వహించారు. హైదరాబాద్ ప్రజల ఆకాంక్షలు, ఉద్యమాలు, పోరాటాల నేపథ్యంలో ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఆపరేషన్ పోలో సైనిక చర్య చేపట్టారు. ఏడో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాజ్యం అధికారికంగా భారతదేశంలో అంతర్భాగమైంది. అది నిజాం పాలకుల అధికారం ముగిసిన రోజు మాత్రమే కాదు. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక సందర్భం. అందుకే సెప్టెంబర్ 17ను మనం 'ప్రజా పాలన దినోత్సవం'గా జరుపుకుంటున్నాం'అని రేవంత్ రెడ్డి వివరించారు.

ఆరోగ్య రంగానికీ అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. 'అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తాం. వరంగల్‌లో 2,000 పడకలతో టిమ్స్ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తాం. రూ.38,595 కోట్లతో 122.9 కిలోమీటర్ల మెట్రో రెండో దశ విస్తరణకు ప్రతిపాదనలు పంపించాం. ఆదిలాబాద్, మామునూరు విమానాశ్రయాలకు అనుమతులు సాధించాం. హైదరాబాద్ ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాలనే లక్ష్యంతో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు ప్రారంభించాం. 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని పునరుజ్జీవింపజేస్తాం'అని తెలిపారు. డిసెంబర్‌లో నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్2026 సందర్భంగా ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరిస్తామని సీఎం తెలిపారు. 'ఫ్యూచర్ సిటీలో టీసీఎస్ రూ.70 వేల కోట్లతో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ నిర్మించేందుకు ముందుకు వచ్చింది. రూ.లక్ష కోట్ల పెట్టుబడితో అమెజాన్ ఇప్పటికే డేటా సెంటర్ నిర్మాణం చేపట్టింది. రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, డ్రైపోర్టులు, హైదరాబాద్‌నాగపూర్, హైదరాబాద్ బెంగళూరు, హైదరాబాద్‌విజయవాడ పారిశ్రామిక కారిడార్లు తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చనున్నాయి. ఆర్‌అండ్‌బీ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ పరిధిలో రూ.6,294 కోట్లతో రహదారి పనులు చేపడుతున్నాం'అని సీఎం వివరించారు. తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ సగర్వంగా జీవించాలి. ఒకోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. మహిళా మార్టులు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులతో మహిళల ఆదాయం పెంచుతున్నాం. మహిళను కేవలం లబ్ధిదారుగా కాకుండా.. ఆర్థిక వ్యవస్థలో భాగస్వామిగా నిలబెట్టాలన్నదే మా లక్ష్యం. కుల, మత భేదాలు లేకుండా పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నాం. ప్రతి రైతు కుటుంబం సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేశాం. రూ.20,616 కోట్లు విడుదల చేసి 25.35 లక్షల రైతు కుటుంబాలను అప్పుల ఊబి నుంచి బయటపడేశాం.

# రష్యాపై ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తున టారిఫ్‌లు విధించేందుకు ఈ బిల్లు అవకాశం కల్పిస్తుంది. 'ద లిండ్సే ఓ గ్రాహం సాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ 2026'పేరున్న ఈ చట్టాన్ని సెనేట్ గత నెలలోనే ఆమోదించింది. తాజాగా బుధవారం సాయంత్రం ప్రతినిధుల సభ 262159 ఓట్లతో ఓకే చెప్పింది. అధ్యక్షుడు ట్రంప్ సంతకం పెట్టిన వెంటనే ఈ బిల్లు కాస్తా చట్టం అవుతుంది. ప్రతినిధుల సభలోని 203 మంది రిపబ్లికన్లతోపాటు 56 మంది డెమొక్రాట్లు, ఒక స్వతంత్ర ప్రతినిధి ఈ బిల్లుకు ఆమోదం తెలపడం గమనార్హం. ప్రతిపక్ష డెమొక్రాట్ పార్టీ ప్రతినిధులు ట్రంప్‌కు టారిఫ్‌లు విధించే అధికారాలపై తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేయడానికి పరిమితమయ్యారు. సౌత్ కరొలీనా సెనేటర్, రిపబ్లికన్ పార్టీ ప్రతినిధి లిండ్సే గ్రాహం ఏడాది కాలంగా ఈ బిల్లుకు మద్దతు కూడగట్టే ప్రయత్నం చేసి.. ఈ ఏడాది జూలైలో ఆకస్మిక మరణం పాలయ్యారు. దీంతో బిల్లుకు గ్రాహం పేరునే పెట్టారు. బిల్లుపై జరిగిన చర్చలో డెమొక్రాట్ ప్రతినిధి రిచర్డ్ నీల్ మాట్లాడుతూ "టారిఫ్‌లు విధించే విషయంలో ట్రంప్‌కు ఎక్కువ అధికారాలు ఇవ్వడంపై మాత్రమే తమ అభ్యంతరం"అని స్పష్టం చేశారు. ఈ బిల్లు ద్వారా రష్యా నేతలపై మాత్రమే కాకుండా ఇంధన రంగం మొత్తమ్మీద ఆంక్షలు విధించే అధికారాన్ని ట్రంప్‌కు కట్టబెట్టనుంది. అధికారికంగా ఇంధన సరఫరా చేసే నౌకలతోపాటు 'షాడో ఫ్లీట్'లకు కూడా ఆంక్షలు వర్తించనున్నాయి. అదే సమయంలో రష్యా సరఫరా చేసే చమురు, గ్యాస్‌లపై భారత్, చైనా వంటి దేశాలు ఆధారపడటాన్ని తగ్గించేందుకు ఆయా దేశాలపై టారిఫ్‌లు వడ్డించేందుకు ఈ బిల్లు ట్రంప్‌కు అధికారం ఇస్తుంది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అమెరికా పర్యటన మరికొన్ని రోజులు మాత్రమే ఉండగా ఈ బిల్లు ఆమోదం పొందడం గమనార్హం. సెనేట్ ఈ బిల్లును నెలరోజుల క్రితమే 8611 ఓట్ల తేడాతో ఆమోదించగా ప్రతినిధుల సభలో కొంత ఆలస్యమైంది. నవంబరు మూడున జరిగే మధ్యంతర ఎన్నికలకు ముందు ప్రతినిధుల సభ సమావేశాల చివరిరోజున ఆమోదం సాధ్యమవడం విశేషం.

# దేశ సేవకు అంకితమైనస్ఫూర్తి దాత మోదీ

సంక్షేమం సుపరిపాలనలో ఆయన అందించిన సేవలను ప్రశంసించారు. 'దేశ సేవకు అంకితమైన కర్మయోగి, స్ఫూర్తిదాత నరేంద్ర మోదీ'అని కొనియాడారు. మోదీని అవిశ్రాంత కృషి, త్యాగం, దూరదృష్టికి ప్రతీకగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అభివర్ణించారు. దేశ సేవనే లక్ష్యంగా మార్చుకున్న మోదీ జీవితం తపస్సు, త్యాగం, అచంచలమైన సంకల్పాల అద్భుత గాథ అని పేర్కొన్నారు. సేవాభావం, అంకితభావంతో కూడిన ఆయన ప్రస్థానం కోట్లాది మంది దేశప్రజలకు స్ఫూర్తిదాయకమని 'ఎక్స్'లో పోస్టుచేశారు.

మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి, స్వయం సమృద్ధిలో కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పేర్కొన్నారు. దేశమే ప్రథమం అనే సంకల్పంతో సాగిన మోదీ ప్రయాణం సేవ, సుపరిపాలన, ప్రజా సంక్షేమంతో కూడిన ఒక స్ఫూర్తిదాయకమైన గాథ అని తెలిపారు. ఇది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన ప్రయాణం మాత్రమే కాదని, దేశ ప్రజల సామూహిక స్వప్నం అని ఉద్ఘాటించారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో మౌలిక సదుపాయాలు, డిజిటల్ కనెక్టివిటీ, సంక్షేమం, ఆవిష్కరణల వంటి రంగాల్లో పురోగతి సాధిస్తూ, 'వికసిత్ భారత్'లక్ష్యం దిశగా దేశం పూర్తి విశ్వాసంతో ముందుకు సాగుతోందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టంచేశారు. మోదీని దేశ సేవ, ప్రజా సంక్షేమం కోసం జీవితంలోని ప్రతి క్షణాన్నీ అంకితం చేసిన కర్మయోగిగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అభివర్ణించారు. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జేపీ నడ్డా, సి.ఆర్.పాటిల్, శివరాజ్‌సింగ్ చౌహాన్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్మృతి ఇరానీ, పార్టీ ఎంపీలు అనిల్ బలూనీ, సంబిత్ పాత్ర, సీనియర్ నాయకులు రవిశంకర్ ప్రసాద్, తరుణ్ చుగ్, రాఘవ్ చద్ధా, గౌరవ్ భాటియా తదితరులు మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో మోదీ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ప్రధానమంత్రికి పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు శుభాకాంక్షలు తెలిపారు. విదేశాల్లోనూ మోదీ పుట్టిన రోజు కార్యక్రమాల్లో అభిమానులు పాల్గొన్నారు.

### ఈ ఘనత మోదీకే చెందుతుంది: ముర్ము

సుపరిపాలనలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడంతోపాటు సమ్మిళిత అభివృద్ధికి అపూర్వమైన వేగాన్ని, కొత్త దిశను అందించిన ఘనత ప్రధాని మోదీకి చెందుతుందని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. మోదీకి శుభాకాంక్షలు తెలిపారు.

### మోదీకి సినీ ప్రముఖుల శుభాకాంక్షలు

ప్రధాని మోదీకి పలువురు సినీ ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో ప్రముఖ నటులు షారుక్ ఖాన్, అక్షయ్ కుమార్, కమల్ హాసన్, మోహన్ లాల్, చిరంజీవి, రామ్‌చరణ్ తేజ, నాగార్జున, జాకీ ష్రాఫ్, కాజోల్, అజయ్ దేవగన్, కంగనా రనౌత్, శత్రుఘ్న సిన్హా ఉన్నారు. రష్యా అధినేత పుతిన్ సహా పలువురు ప్రపంచ దేశాల అధినేతలు మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్టుచేశారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని తదితరులు మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తరఫున భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం మోదీకి శుభాకాంక్షలు తెలిపింది. ఉజ్జయిని: ప్రధాని మోదీ 76వ జన్మదినం ప్రపంచ రికార్డుకెక్కింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం ఉజ్జయిని నగరంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు గురువారం సాయంత్రం క్షిప్రా నదీ తీరంలో 33.27 లక్షల మట్టి ప్రమిదలను ఏకకాలంలో వెలిగించారు. ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డు సృష్టించినట్లు ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. రాత్రి 7 గంటలకు సైరన్ మోగగానే 'ఆశీర్వాద్ కా దియా'కార్యక్రమంలో భాగంగా మూడు నిమిషాల్లోనే 33.27 లక్షల దీపాలు వెలిగించారని చెప్పారు.

# మీ.. మా ఆస్తులపై విచారణకు సిద్ధమా?

పూర్తి విశ్వాసం ఉందని, కేసీఆర్‌పై రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు చేసే సొంత సిట్‌లు, సెట్‌లు కాకుండా.. ఈ సవాల్‌ను ముఖ్యమంత్రి స్వీకరించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తమ వైపు ఏ తప్పయినా బయటపడితే.. చట్టపరంగా ఎలాంటి శిక్షకైనా తాము సంపూర్ణంగా సిద్ధమని ప్రకటించారు. అసత్యాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభ పవిత్రతకు భంగం కలిగించారంటూ ధ్వజమెత్తారు. 'సెప్టెంబరు 17 జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని' పురస్కరించుకుని తెలంగాణ భవన్‌లో గురువారం ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అక్కడే నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

### కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలి

"కేసీఆర్ 1954లో పుట్టినప్పుడే చింతమడకలో వారి ఇల్లు రెండెకరాల విస్తీర్ణంలో ఉంది. వారి కుటుంబానికి వందల ఎకరాల భూమి ఉండేది. పుట్టుకతోనే వందల ఎకరాల ఆస్తి ఉన్న కుటుంబంలో జన్మించి.. 72 ఏళ్ల వయసులో నేడు 67 ఎకరాల్లో వ్యవసాయం చేసుకుంటుంటే.. ఆయన ఆస్తులు పెరిగినట్టా? తరిగినట్టా? నేను జేఎన్‌యూ ఎంట్రన్స్ రాసి మాస్టర్స్ చేసి.. జీమ్యాట్ రాసి అమెరికాలో ఎంబీఏ చదివి.. అక్కడే ఆరున్నర ఏళ్లు ఉద్యోగం చేసి కష్టపడి సంపాదించాను. మరి రేవంత్‌రెడ్డి ఏం చేసి జూబ్లీహిల్స్‌లో ప్యాలెస్‌లు నిర్మించుకునే స్థాయికి ఎదిగారో.. రూ.వేల కోట్లు ఎలా సంపాదించారో నిరుద్యోగ యువతకు చెప్పాలి. కొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారు? సీఎం కుటుంబ సభ్యులు అకస్మాత్తుగా అంతరిక్ష, ఏరోస్పేస్ కంపెనీలు ఎలా స్థాపించగలిగారు? లగచర్లలో సీఎం అల్లుడి కోసం గిరిజనుల భూములు లాక్కోవడం.. ఆయన సోదరుడికి అక్రమ భూకేటాయింపులు, సీఎం బావమరిదికి సింగరేణిలో రూ.వేల కోట్ల కాంట్రాక్టులు ఇవ్వడం వాస్తవం కాదా? వట్టినాగులపల్లి, నాదర్‌గుల్‌లో 379 ఎకరాల భూ కుంభకోణాలను కప్పిపుచ్చుకోవడానికే 'ధరణి'ని రద్దు చేసి 'భూభారతి' తెచ్చారు. గతంలో వెయ్యి సార్లు కేసీఆర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందని మాట్లాడిన రేవంత్‌రెడ్డి.. నిన్న అసెంబ్లీలో 67 ఎకరాలని స్వయంగా అంగీకరించారు. మిగిలిన 933 ఎకరాలు ఎక్కడున్నాయో చూపిస్తే.. వాటిని ప్రభుత్వానికే రాసిస్తాం. కేసీఆర్ తన ఎన్నికల అఫిడవిట్లలోనే ఈ భూముల వివరాలను వెల్లడించారు.



## కరీంనగర్ బస్‌స్టాండ్‌లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జోన్ ఈడీ పగిడిమరి సోలమన్

**(ఇమ్రాన్ జోహ్రా, కరీంనగర్ ప్రజాతీర్పు) సెప్టెంబరు 17**

కరీంనగర్ (కేఎన్ఆర్) బస్‌స్టాండ్ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమరి సోలమన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ విజిలెన్స్ అధికారి టి. భవ రావు, డిప్యూటీ ఆర్ఎం ఎస్. భూపతి రెడ్డి, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ ఎం. రవీందర్, పర్సనల్ ఆఫీసర్ ఎం. సంపత్ కుమార్తో పాటు సూపర్‌వైజర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ ప్రాధాన్యతను గుర్తు చేసుకుంటూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రెవెన్యూ శాఖలో ఫైల్‌కు ఓ రేటు.. డబ్బులిస్తేనే కదలిక!

- సదాబైనామా, 22-ఏ, నాలా దరఖాస్తులపై అవినీతి ఆరోపణలు

**(ఇమ్రాన్ జోహ్రా, కరీంనగర్ ప్రజాతీర్పు) సెప్టెంబరు 17**



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు వ్యవహారాల్లో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు, మధ్యవర్తులపై లంచాల డిమాండ్లకు సంబంధించిన ఫిర్యాదులు వస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సదాబైనామా కింద భూముల క్రమబద్ధీకరణ, 22-ఏ నిషేధిత భూముల నుంచి క్లియరెన్స్, నాలా (చీూూూ) కింద వ్యవసాయ భూములను వ్యవసాయేతర అవసరాలకు మార్చే దరఖాస్తుల విషయంలో లంచాలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దరఖాస్తుదారులు డబ్బులు చెల్లించకపోతే ఫైళ్లను పెండింగ్‌లో ఉంచడం లేదా నిబంధనల పేరుతో ఆన్‌లైన్‌లో తిరస్కరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో తమ దరఖాస్తుల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని పలువురు దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారు 8,200 ఎకరాల భూమి 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్నట్లు పేర్కొంటున్నారు. ఈ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో పారదర్శకత, నిబంధనల అమలు, దరఖాస్తుల త్వరిత పరిష్కారం ఉండాలని ప్రజలు కోరుతున్నారు. రెవెన్యూ శాఖలో అవినీతి ఆరోపణలపై ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తాండూర్ పంచాయతీలో జాతీయ పతాకావిష్కరణ.. తరలివచ్చిన నాయకులు, గ్రామస్థులు

**(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు-తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 17**



ప్రజా పాలనలో భాగంగా తాండూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని నాయకులు వివరించారు. ప్రజలకు మెరుగైన పాలన, అవసరమైన సేవలు అందించేందుకు సమష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి దొండ దివాకర్, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఈసా, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన శంకర్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ నాయకులు ఎల్క రాంచందర్‌తో పాటు పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఉపేక్షించేది లేదు

- డిప్యూటీ కమిషనర్ ఏ.శైలజ
- అనుమతి లేని షేడ్‌పై టౌన్ ప్లానింగ్ ఉక్కుపాదం
- ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన అధికారులు
- గాయత్రి హిల్స్‌లో కూల్చివేత

**మేడిపల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాతీర్పు )**





బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని జనవాసాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అనుమతి లేని షెడ్‌పై బోడుప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. గాయత్రి హిల్స్ ప్రధాన రహదారిలో అనుమతి లేకుండా షెడ్ నిర్మిస్తున్నారంటూ అధికారులకు ఫిర్యాదు అందింది. దీంతో స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాన్ని కూల్చివేశారు.

**ఫిర్యాదుపై తక్షణ స్పందన.**

జనవాసాల మధ్య అనుమతి లేని నిర్మాణాలు చేపడితే స్థానికులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండటంతో అధికారులు ఫిర్యాదును పరిశీలించి వెంటనే చర్యలు తీసుకున్నారు. నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించిన అనంతరం షెడ్‌ను తొలగించినట్లు అధికారులు తెలిపారు.

**జనవాసాల మధ్య నిర్మాణాలపై నిఘా.**

కాలనీల్లో అనుమతులు లేకుండా షెడ్‌లు, ఇతర నిర్మాణాలు చేపట్టడం వల్ల రాకపోకలు, పారిశుద్ధ్యం, భద్రత తదితర అంశాల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అనుమతి లేని నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నారు.

**చర్యలతో స్థానికుల్లో హర్షం.**

జనవాసాల మధ్య అనుమతి లేని షెడ్‌పై ఫిర్యాదు అందిన వెంటనే అధికారులు స్పందించి కూల్చివేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇదే తరహాలో బోడుప్పల్ పరిధిలోని ఇతర ప్రాంతాల్లోనూ అనుమతి లేని నిర్మాణాలు, షెడ్‌లను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగితే అనుమతి లేని నిర్మాణాలకు అడ్డుకట్ట పడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు : డిప్యూటీ కమిషనర్ ఏ.శైలజ..**

బోడుప్పల్ పరిధిలో అనుమతి లేని నిర్మాణాలు, షెడ్‌ల విషయంలో ఎలాంటి ఉపేక్ష ఉండదని డిప్యూటీ కమిషనర్ ఏ.శైలజ హెచ్చరించారు. నిర్మాణదారులు ముందుగా నిబంధనలను, అవసరమైన అనుమతులను పరిశీలించుకుని మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఫిర్యాదులతో సంబంధం లేకుండా అధికారుల పరిశీలనలో గుర్తించిన మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహణ:

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల) సెప్టెంబర్ 17**

తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ దర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ శ్రీమతి సల్ల రమ్య మహేష్ తో,మున్సిపల్ కమిషనర్ జి అన్వేష్ తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా మేయర్ శ్రీ దర్ని మధుకర్ మాట్లాడుతూ,తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, పోరాటాలు, త్యాగాల ఫలితంగా రాష్ట్రం సాధించుకున్న ప్రత్యేక గుర్తింపును స్మరించుకోవాల్సిన రోజు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవమని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రజలకు మరింత చేరువైన పాలన అందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నగర ప్రజలందరికీ మేయర్ శ్రీ దర్ని మధుకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రాజు,మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్ తూముల నరేష్,స్థానిక కార్పొరేటర్లు,కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పైడిమడుగు మహిళకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు

**కోరుట్ల సెప్టెంబర్ 17 (ప్రజాతీర్పు)**



కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన ఆకుల స్వరూపకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును గ్రామ ప్రజాప్రతినిధులు అందజేశారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి సహకారంతో మంజూరైన ఈ చెక్కును గ్రామ సర్పంచ్ బడుగు భూమేశ్వర్, ఉప సర్పంచ్ గాంధారి సుజాత శ్రీనివాస్, వార్డు మెంబర్ ఆకువత్తని నిరంజన్ తదితరులు కలిసి లబ్ధిదారు ఆకుల స్వరూపకు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు భరోసా కల్పిస్తోందని తెలిపారు.

## సమతుల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- చిన్నారులు, తల్లులు, గర్భిణీలకు పోషకాహారంపై అవగాహన

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 17**



తాండూర్ : మాదారం త్రీ ఇంక్లైన్ గ్రామపంచాయతీ పరిధిలోని మాదారం నంబర్-1 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవంలో భాగంగా గురువారం పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, తల్లులు, గర్భిణీలు సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని, అలాగే గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు. రోజువారీ ఆహారంలో పప్పుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు తదితర పోషక పదార్థాలను చేర్చుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాదారం త్రీ ఇంక్లైన్ వార్డు సభ్యుడు వాసాల సాయికుమార్, అంగన్‌వాడీ టీచర్ తిరుమలేశ్వరి, ఆయా, గర్భిణీలు, తల్లులు, చిన్నారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## 76 జీఓను వెంటనే అమలు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 17**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో బెల్లంపల్లి తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా 76 జీఓను వెంటనే అమలు చేసి, చలానా కట్టి పెండింగ్‌లో ఉన్న ఇళ్ల పట్టాలను అర్హులైన వారికి జారీ చేయాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అర్హులైన వారికి పారదర్శకంగా పట్టాలు అందించామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో నియోజకవర్గంలో పీఏ,లు దళారుల వ్యవస్థ కొనసాగుతోందని ఆరోపించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పట్టాలు అందే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన మైనారిటీ వెల్ఫేర్ మరియు పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రివర్యులు అజాహారుద్దీన్
- జిల్లా ప్రగతి నివేదికను ఉపన్యాసించిన మంత్రి

**( కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్17.**

గురువారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మైనారిటీ వెల్ఫేర్ మరియు పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రివర్యులు అజాహారుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కె.వై ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అజాహారుద్దీన్ మాట్లాడుతూ గౌరవనీయులైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులు, జగిత్యాల జిల్లా ప్రజలందరికీ నా హృదయపూర్వక తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొంది ప్రజాస్వామ్య భారతదేశంలో అంతర్భాగమైన చారిత్రాత్మక రోజు ఈ రోజు. ఈ చారిత్రక ఘట్టానికి 78 సంవత్సరాలు పూర్తై, 79వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా ఘనంగా నిర్వహించుకుంటున్నాం. నాటి తెలంగాణ ప్రజల త్యాగాలు, పోరాటాలు, స్వాభిమాన ఆకాంక్షలు మనకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ప్రజా పాలన అందించడం, ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని, ప్రతి ప్రాంతానికి అభివృద్ధిని చేరవేయడం మనందరి బాధ్యత. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం ఏర్పడిన ప్రజా ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడి సెప్టెంబర్ 1 నాటికి 1000 రోజుల ప్రజాపాలనను పూర్తి చేసుకుంది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక న్యాయం, మౌలిక వసతుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అనేక కీలక కార్యక్రమాలను అమలు చేస్తోంది. రాష్ట్రంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడం, విద్యా ఉద్యోగ అవకాశాలను విస్తరించడం, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలకు బాటలు వేయడం, భవిష్యత్తు తెలంగాణకు దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించింది. రాష్ట్రంలోని ప్రజలందరికీ పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధి చేకూర్చే పథకాల అమలుతో పాటు



కొత్త చట్టాలు, కొత్త విధానాలు, కొత్త సంస్థలు, కీలక పరిపాలనా సంస్కరణలకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రజా పాలన అంటే కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితమైన పాలన కాదు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపే పాలన. పారదర్శకత, జవాబుదారీతనం, సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం అనే నాలుగు ప్రధాన స్తంభాలపై ప్రజా ప్రభుత్వం తన పాలనను కొనసాగిస్తోంది. రాష్ట్రాన్ని భవిష్యత్ తరాలకు మరింత బలమైన, అభివృద్ధి చెందిన, ఆర్థికంగా శక్తివంతమైన తెలంగాణగా తీర్చిదిద్దేందుకు 'తెలంగాణ రైజింగ్--2047' దార్శనిక పత్రాన్ని రూపొందించాం. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం ఈ విజన్ ప్రధాన లక్ష్యం. గ్రామీణ తెలంగాణను బలోపేతం చేస్తూనే పట్టణ ప్రాంతాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయడం ద్వారా సమతుల్య ప్రగతిని సాధించాలన్నది ప్రజా ప్రభుత్వం లక్ష్యం. అభయహస్తం హామీలను దశలవారీగా అమలు చేయడంతో పాటు, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా, ప్రతి గ్రామం మరియు పట్టణం అభివృద్ధి చెందేలా ప్రజలకు చేరువైన పాలనను అందిస్తోంది. రైతులకు రైతు భరోసా, పంటలకు మద్దతు, మహిళలకు మహాలక్ష్మి, గృహజ్యోతి ద్వారా కుటుంబాలకు ఉపశమనం, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరు పేదలకు సొంతింటి కల, విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు, పేదలకు మెరుగైన వైద్య సేవలు, యువతకు ఉద్యోగాలు--నైపుణ్యాభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలతో ప్రజా ప్రభుత్వం సంక్షేమం--అభివృద్ధిని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తోంది. ఈ 1000 రోజుల ప్రజాపాలనలో రాష్ట్ర ప్రగతితో పాటు జగిత్యాల జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, సమర్థవంతంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది. ప్రజల భాగస్వామ్యంతో జగిత్యాల జిల్లాను అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మీ ముందుంచుతున్నాను.

**చారితాత్మక ఘట్టానికి శ్రీకారం :**

పురాతన దేవాలయాల అభివృద్ధిలో భాగంగా ధర్మపురి శ్రీ ఉగ్ర నరసింహ ఆలయ పునర్నిర్మాణానికి 2027 గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని రూ. 200 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఇటీవలే గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిచే శంకు స్థాపన పనులు నిర్వహించడం జరిగినది. అర్హులందరికీ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి జగిత్యాల జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం, సూచనలు అందిస్తున్న గౌరవ పార్లమెంటు సభ్యులకు, గౌరవ శాసన మండలి సభ్యులకు, గౌరవ శాసన సభ్యులకు, గౌరవ స్థానిక ప్రజా ప్రతినిధులకు, జిల్లా ఉన్నతాధికారులకు, పోలీస్ సిబ్బందికి, న్యాయాధికారులకు, ఉద్యోగులకు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు, జిల్లా ప్రజలకు, ప్రతి ఒక్కరికీ పేరు పేరునా.. హృదయపూర్వక వందనం తెలియజేస్తున్నాను.

**జై హింద్.. జై తెలంగాణ....**

ఈ కార్యక్రమం లో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి కృషి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట
- విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత
- రహదారి, రైల్వే, విమాన రవాణా సౌకర్యాల విస్తరణకు చర్యలు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 17**



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లాకు విచ్చేసిన మంత్రికి జిల్లా కలెక్టర్ అంకిత్ పూల మొక్కను అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రజా పాలన దినోత్సవ సందేశాన్ని అందించారు. అనంతరం పత్రికా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీ తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజన్నారు. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. యువతకు నాణ్యమైన విద్య, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేలా విద్యా సంస్థలు, మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సాగునీరు, విద్యుత్, మార్కెటింగ్, రవాణా సౌకర్యాలను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విస్తృతమైన సహజ వనరులు, అటవీ సంపద, గిరిజన సంస్కృతి, బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. సింగరేణి సంస్థ ద్వారా బొగ్గు ఉత్పత్తి, పాల్వంచ థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తిలో జిల్లా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జిల్లాలో మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీతో పాటు ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో విద్యా, వైద్య రంగాల్లో మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి రహదారి, రైల్వే కనెక్టివిటీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు . పాండురంగాపురం నుంచి మాల్కంగిరి వైపు రైల్వే మార్గం అభివృద్ధి ద్వారా భద్రాచలానికి రైల్వే కనెక్టివిటీ కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అమరావతి--జగదల్‌పూర్ జాతీయ రహదారిని కొత్తగూడెం, భద్రాచలం మీదుగా నాలుగు లేన్లుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కొత్తగూడెం--ఇల్లెందు--హైదరాబాద్ మార్గాన్ని మరింత సులభతరం చేయడంతో పాటు జిల్లాలోని ఇతర ప్రధాన రహదారులను అభివృద్ధి చేసేందుకు కూడా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. రహదారి, రైల్వే రవాణాతో పాటు గోదావరి నదీ మార్గం ద్వారా రవాణా అవకాశాలను అభివృద్ధి చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, పర్యాటకులు సులభంగా చేరుకునేలా రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా జిల్లాలో పర్యాటక రంగానికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా, పర్యాటకం, మౌలిక వసతులు తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎం. విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి,జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం మహా దానం

- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

**( కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 17.**

జగిత్యాల పట్టణంలో గురువారం శ్రీ విశ్వకర్మ జయంతి సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా ఆవిష్కరణ చేసి విశ్వకర్మ బ్రహ్మోత్సవాలను ప్రారంభించి,జగిత్యాల పట్టణ స్వర్ణ కార సంఘం లో విశ్వకర్మ జయంతి సందర్భంగా హాజరై ఇండియన్ రెడ్ క్రాస్ అధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ప్రారంబించిన జగిత్యాల ఎమ్మేల్యే డా సంజయ్ కుమార్ . 75వ సారి రక్తదానం చేసిన కనపర్తి రవి గారిని శాలువాతో సత్కరించి అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,డి సి సి అధ్యక్షులు గాజంగి నందయ్య,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,బండ శంకర్ టివి సత్యం,టివి సూర్యం,మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్,కౌన్సిలర్ లు పంబాల సుజాత రాము,సాయి కిరణ్, కత్రోజ్ గిరి,రంగు రాజయ్యా, దుమాల రాజ్ కుమార్,సంఘం కార్యవర్గ సభ్యులు,కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## ఏళ్ల నిరీక్షణకు తెర.. కాసిపేట చౌరస్తాలో వెలిగిన విధిలైట్

- ప్రజల ఇబ్బందులకు పరిష్కారం.. మూడు గ్రామాల ప్రజల్లో హర్షం

**(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 17**



తాండూర్ మండలం కాసిపేట గ్రామ ఎంట్రన్స్ చౌరస్తాలో ఏళ్లుగా నెలకొన్న చీకటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. విధిలైట్ లేక రాత్రివేళ రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, గ్రామస్తులు ఈ సమస్యను అధికారులు, గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్తుల విజ్ఞప్తికి స్పందించిన అప్పటి స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో శ్రీనివాస్ సహకారంతో గ్రామ కార్యదర్శి బీమయ్య, సర్పంచ్ ముదాం వనజ గోవర్ధన్ ఆధ్వర్యంలో బుధవారం ఎంట్రన్స్ చౌరస్తాలో విధిలైట్‌ను ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ వనజ విధిలైట్‌ను ప్రారంభించారు. విధిలైట్ ఏర్పాటుతో రాత్రివేళ కాసిపేట చౌరస్తాలో ప్రయాణించే వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు తగ్గనున్నాయని గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా కాసిపేటతో పాటు చంద్రపల్లి, తాండూర్ గ్రామాల ప్రజలకు ఈ విధిలైట్ ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఏళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపిన అధికారులు, ప్రజాప్రతినిధులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.



## ఎల్లారెడ్డి పేట లో ఘనంగా ప్రజాబలం దినోత్సవం

**(బుగ్గ కృష్ణమూర్తి శర్మ , ప్రజా తీర్పు, ఎల్లారెడ్డిపేట) సెప్టెంబర్ 17 :**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగాఎల్లారెడ్డిపేట మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా గ్రామ పంచాయతీల్లో బండి జాతీయ జెండాలు ఎగురవేశారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మండలంలో ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు జాతీయ జెండాలను తమ తమ కార్యాలయముల ఎదుట ఎగురవేశారు దీంతో జాతీయ జెండాలు రెపరెపలాడాయి, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసిల్దార్ దివ్య జ్యోతి, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఇన్స్పెక్టర్ వెంకటేష్ ,ఎంపీడీవో కార్యాలయం పైన ఎంపీడీవో సత్తయ్య, ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచు ఎనుగందుల నరసింహులు, ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఎదుట సిఐ ఓ వెంకటేష్ , సింగిల్ విండో కార్యాలయం పైన సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిది రాజేందర్ , బిజెపి కార్యాలయం ఎదుట బిజెపి మండల శాఖ అధ్యక్షులు రేపాక రామచంద్రా రెడ్డి, రాచర్ల బొప్పాపూర్ మార్కెట్ యార్డులో కమిటీ చైర్మన్ సబేరా బేగం, నారాయణపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ దొమ్మాటి నరసయ్య, గొల్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట స్థానిక సర్పంచి కొండ రమేష్ గౌడు, అక్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ మాదాసు స్రవంతి బాబు లు జాతీయ జెండాలను ఎగురవేశారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో వేణు ఆర్ఐ సహితి, వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి రెడ్డి, ఎస్సీ ఎస్టీ జిల్లా మానటరింగ్ కమిటీ మెంబర్ బీపేట రాజ్ కుమార్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ కే సాహెబ్. మాజీ సెస్ డైరెక్టర్ చేపూరి రాజేశం, బండారి బాల్ రెడ్డి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల రాజ్ కుమార్, వివిధ పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.



## ఎస్టీ రిజర్వేషన్ల పెంపుపై కేసీఆర్‌కు ఘనంగా పాలాభిషేకం

- టేకులపల్లి మండలంలోని 36 గ్రామపంచాయతీల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 16**

ఎస్టీ వర్గాల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన సందర్భంగా నాలుగు సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో టేకులపల్లి మండలంలోని ఎస్టీ సోదరులు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.మండలంలోని మొత్తం 36 గ్రామపంచాయతీల్లో ఎస్టీ సంఘాల నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, గిరిజన సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిరిజన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వారు గుర్తుచేసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ ఆదేశాల మేరకు, టేకులపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఈ పాలాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడం గిరిజన వర్గాలకు ఎంతో ప్రాధాన్యత కలిగిన నిర్ణయమని అన్నారు. రిజర్వేషన్ల పెంపు ద్వారా విద్య, ఉద్యోగాలు మరియు ఇతర రంగాల్లో గిరిజన యువతకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎస్టీ సోదరులు తెలిపారు. టేకులపల్లి మండలంలోని 36 గ్రామపంచాయతీల్లో ఒకేసారి పాలాభిషేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గిరిజన వర్గాల్లో బీఆర్ఎస్ పట్ల ఉన్న అభిమానాన్ని చాటిచెప్పామని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఎస్టీ సంఘాల ప్రతినిధులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## తల్లి తండ్రి లేని అబ్బాయికి అండగా... ఆత్మీయ పరామర్శ

మానవత్వం చాటి ఆర్థిక సాయం చేసిన కోరం సురేందర్


**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 17**

టేకులపల్లి :టేకులపల్లి గ్రామ పంచాయతీకి చెందిన మూతి శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తల్లి తండ్రిని కోల్పోయిన ఆయన కుమారుడి పరిస్థితిని తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కుటుంబానికి 10,000/- ఆర్థిక సహాయం అందించిలి , ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు.భవిష్యత్తులో ఎలాంటి సహాయం అవసరమైనా అండగా ఉంటాం. మీరు ధైర్యంగా ఉండి, మంచిగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి అంటూ భరోసా కల్పించారు.కష్టకాలంలో తల్లి తండ్రి లేని అబ్బాయికి అండగా నిలిచి, మానవత్వానికి మారుపేరుగా నిలిచారు. చంద్రు తండా గ్రామపంచాయతీకి చెందిన బిక్కులాల్ కుమారుడు ఇటీవల మృతి చెందడంతో గురువారం ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు 5000 ఆర్థిక సహాయం అందించారు.

## రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 17**



రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కి అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ కమిషనర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, కమిషనరేట్ కార్యాలయ భవనం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతంతో పాటు రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ ను ఆలపించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలందరికీ ఎంతో ప్రాముఖ్యత కలిగిన చారిత్రక దినమని పేర్కొన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం తెలంగాణ ప్రాంతం ప్రజాపాలనలోకి వచ్చిన సెప్టెంబర్ 17వ తేదీకి చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు.ఇదే రోజున అప్పటి నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రాంతం భారత యూనియన్‌లో విలీనమై,సమగ్ర భారతదేశం లో అంతర్భాగంగా మారిందన్నారు.ఈ చారిత్రక పరిణామం కోసం నాడు ఎన్నో త్యాగాలు, బలిదానాలు చేసిన వారందరినీ ఈ సందర్భంగా గౌరవంగా స్మరించుకోవాలని తెలిపారు.వారి త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తు చేసుకుంటూ దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజం లోని ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేసేలా ప్రోత్సహించాలని సూచించారు.పోలీస్ శాఖ తరఫున ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, వారికి భద్రత, సౌకర్యాలు కల్పించడం, శాంతి భద్రతలను మరింత పటిష్టంగా పరిరక్షించడం తమ ప్రధాన బాధ్యత అని పోలీస్ కమిషనర్ తెలిపారు.ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి భద్రత, సంక్షేమం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందన్నారు. సెప్టెంబర్ 17 సందర్భంగా ఈ స్ఫూర్తిని మరోసారి గుర్తుచేసుకుని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని మరింత సమర్థవంతంగా కొనసాగించాలని తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందిస్తూ, శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షిస్తూ,రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్,ప్రవీణ్ కుమార్,టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు,ఏవో శ్రీనివాస్, ఆర్ఐలు మల్లేశం, దామోదర్,రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్ రావు,రామగుండం సీఐ కృష్ణ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ విభాగాల ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు,సీపీఓ సిబ్బంది,వివిధ విభాగాల సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, ప్రత్యేక బృందాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు(యూనిఫామ్)ల పంపిణీ

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)సెప్టెంబర్ 17:**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజరాంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు (యూనిఫామ్)లను గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.వనితలత, ఫీల్డ్ అసిస్టెంట్ బొంగాని శ్రీనివాస్, ఆశా వర్కర్లు బండ్ర జమున,దేవి విమల, వివోఏ అధ్యక్షులు ఏదుల కల్పన, గాజుల సరిత, కరోబార్ బొంగాని హరీష్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న చిన్నారులకు ఎమ్మెల్యే చేయూత

- తల్లి దూరమైనా చదువుకు దూరం కాకూడదంటూ సీఈఓ పాఠశాలలో అడ్మిషన్ కల్పించిన గడ్డం వినోద్ వెంకటస్వామి

**(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 17**

నెన్నెల మండల కేంద్రంలోని కాపువాడలో ఇటీవల చోటుచేసుకున్న విషాద ఘటన నేపథ్యంలో తాండూర్ మండలం అచలాపూర్‌కు చెందిన సబిత మృతి చెందడంతో ఆమె పిల్లలు తల్లిని కోల్పోయారు. మరోవైపు కుటుంబ పరిస్థితుల కారణంగా తండ్రి కూడా ప్రస్తుతం వారి వద్ద లేకపోవడంతో చిన్నారుల సంరక్షణ, విద్యాభవిష్యత్తుపై ఆందోళన నెలకొంది. చిన్నారుల పరిస్థితిని మల్లేష్ మేనమామ మైదం పెంటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గట్టు మురళి, తోట శ్రీనివాస్, సర్పంచ్ మారిశెట్టి స్రవంతి శ్రీనివాస్‌ల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వారు ఈ విషయాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లారు. చిన్నారుల పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి వారి విద్యాభవిష్యత్తుకు భరోసా కల్పించారు. చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుని, సీఈఓ పాఠశాలలో 7వ తరగతిలో అడ్మిషన్ కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. తల్లిని కోల్పోయిన చిన్నారులు విద్యకు దూరం కాకుండా అవసరమైన సహకారం అందిస్తామని, వారు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చిన్నారుల పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వారి విద్యకు సహాయం అందేలా కృషి చేసిన గట్టు మురళి, తోట శ్రీనివాస్, సర్పంచ్ మారిశెట్టి స్రవంతి శ్రీనివాస్‌లను పలువురు అభినందించారు. తమ పిల్లల విద్యాభవిష్యత్తుకు భరోసా కల్పించి అడ్మిషన్ ఇప్పించిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రధాని జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం..

**(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ప్రజా తీర్పు, సిరిసిల్ల,)సెప్టెంబర్ 17**

భారత ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి తో పాటు,జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతిరెడ్డి , సిరికొండ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారం సంతోష్ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ పలువురు మండల అధ్యక్షులు జిల్లా నాయకులు కార్యకర్తలు రక్తదానం చేశారు. అంతకుముందు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం గోపి మాట్లాడుతూ,...భారత దేశాన్ని విశ్వగురుగా మారుస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సంధర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో రక్తదాన కార్యక్రమం నిర్వహించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అన్నారు. ప్రధాని 76 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 76 మందితో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం నిర్వహించారు. రానున్న రోజుల్లో నరేంద్ర మోడీ దేశాన్ని మరింత అభివృద్ధి చేసేలా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. దేశ ప్రజల కోసం సమయాన్ని కేటాయిస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ప్రధాని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ రోజు సాయంత్రం దేశవ్యాప్తంగా ఆశీర్వాద దీపాన్ని వెలిగించాలన్న పిలుపు మేరకు జిల్లాలో ఆశీర్వాద దీపాన్ని వెలిగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన డిఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 16**



మంచిర్యాల జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుందారం ను ఆకస్మికంగా సందర్శించి తగు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా తీసుకుంటున్న చర్యలు మాతా శిశు సంరక్షణ 100% గర్భవతుల నమోదు 100% టీకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించినారు అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకా నిలువలను వ్యాక్సిన్ నిలువలను పరిశీలించడం మరియు అన్ని రకాల వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచుకోవాలని ఒక సబ్ సెంటర్లో లేని వ్యాక్సిన్ లను ప్రకృతి నుంచి తెచ్చుకొని వాడాలని ఆదేశించినారు ప్రతి ఆరోగ్య కేంద్రాలు ఉప కేంద్రాలలో సమయపాలన పాటించాలని ఆదేశించినారు ముఖ్యంగా వాతావరణంలో మార్పులు వలన జ్వరాలు ఇతర వ్యాధులు ప్రబలి అవకాశముంది కానుక ముందస్తు చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ సర్పంచులు మండల అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపట్టాలని ఆదేశించినారు ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరములను ఏర్పాటు చేయాలి అదేవిధంగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఆశ్రమ పాఠశాలలు పాఠశాలలను సందర్శించి పిల్లలకు పరీక్షలు చేయాలని అవగాహన కలిగించాలని వైద్యులను ఆదేశించినారు ముఖ్యంగా ఈ వారంలో పోషణ అభియాన్ కార్యక్రమము మరియు ప్రపంచ రోగి భద్రత దినోత్సవాల సందర్భంగా రోగులు మరియు వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు వైద్య సిబ్బంది ద్వారా అందిస్తున్న సేవల పైన సంతృప్తి వ్యక్తం చేసినారు అదేవిధంగా రోజువారీగా ఈ ఔషధి కార్యక్రమం మరియు టెలి మానస్ కార్యక్రమాలు మానసిక ఆరోగ్యం పైన అవగాహన కలిగించాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న మహిళ ఆరోగ్య క్లినిక్లను పరిశీలించడం జరిగినది అన్ని రకాల అత్యవసర మందులు పాము కాటు కుక్క కాటు సంబంధించినది అందుబాటులో ఉంచుకోవాలి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ వైద్య సేవలను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించినారు ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, హెచ్ఈఓ రాంబాబు, వైద్యులు డాక్టర్ రవి భారతి, జయమ్మ,నాగమణి, మక్బుల్ సాదిక్,రవి,రఫీక్, పాల్గొన్నారు

# నయనాలకు నవ వసంతం!

- 41 మంది వృద్ధుల జీవితాల్లో తొలగిన అంధకారం
- గొల్లపల్లి మండల లయన్స్ క్లబ్, రేకుర్తి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత శస్త్రచికిత్సలు
- రంగదాముని పల్లి లో లబ్ధిదారులకు ఘన స్వాగతం
- మానవసేవే మాధవసేవ: నిర్వాహకులు

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ ) సెప్టెంబర్17**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి నిన్నటివరకు వారిది చూపులేని శూన్యం.. నిత్యం తోడు కోసం ఎదురుచూసే దైన్యం! కానీ నేడు వారి కళ్లల్లో సరికొత్త కాంతులు వెల్లివిరిశాయి. గొల్లపల్లి మండల లయన్స్ క్లబ్, కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత సేవా యజ్ఞం 41 మంది పేద వృద్ధుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపింది. విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు గురువారం సంపూర్ణ దృష్టితో స్వగ్రామమైన రంగదామునిపల్లికి చేరుకోగా, గ్రామస్తులు వారికి భావోద్వేగాల నడుమ ఘన స్వాగతం పలికారు. రంగధాముని పల్లి గ్రామంలో గత మంగళవారం నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో రంగదామునిపల్లి, అగ్గిమల్ల, తిరుమలాపూర్, లక్ష్మీపూర్, కొసనపల్లి గ్రామాల నుంచి కంటి సమస్యలతో బాధపడుతున్న 41 మందిని గుర్తించారు. అనంతరం వారిని లయన్స్ క్లబ్ ప్రత్యేక వాహనంలో రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించి, పైసా ఖర్చు లేకుండా నిపుణులైన వైద్యులతో అత్యాధునిక శస్త్రచికిత్సలు చేయించారు. తిరిగి బస్సులో గురువారం స్వగ్రామం చేర్చారు.

**ఆ కళ్లల్లోని ఆనందమే మాకు తృప్తి: బొమ్మన కుమార్ (లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్)**

"ఆర్థిక స్తోమత లేక నిస్సహాయ స్థితిలో మగ్గుతున్న పేదలకు చూపును ప్రసాదించడంలో దక్కిన ఆనందం మాటల్లో చెప్పలేనిది. ఆపరేషన్ అనంతరం కట్లు విప్పి, తిరిగి ప్రపంచాన్ని చూస్తూ ఆ వృద్ధులు చేతులెత్తి మొక్కుతుంటే కలిగిన తృప్తి వెలకట్టలేనిది. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తాం."

**సేవలో భాగస్వామ్యం కావడం పూర్వజన్మ సుకృతం: జెల్లా అఖిల అనిల్ కుమార్ (సర్పంచ్ / ప్రోగ్రామ్ నిర్వాహకులు)**

"చూపులేక చీకటి గదులకే పరిమితమైన నిరుపేద వృద్ధులకు ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించి, తిరిగి వారి జీవితాల్లో వెలుగులు నింపడం ఎంతో పుణ్యకార్యం. గ్రామంలోని పేదలకు అండగా నిలిచి ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన లయన్స్ క్లబ్, రేకుర్తి ఆసుపత్రి బృందానికి గ్రామస్తుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత మందికి చేరువ చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటాం."

**మా పాలిట దేవుళ్లయ్యారు: లబ్ధిదారుల ఆవేదన-ఆనందం**

"ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి వేలకు వేలు ఖర్చుపెట్టే స్తోమత మాకు లేదు. చూపు మందగించి పక్కవారిపై ఆధారపడాల్సి వచ్చేది. అలాంటి సమయంలో లయన్స్ క్లబ్ వారు దేవుడిలా వచ్చి ఉచితంగా పరీక్షలు చేసి, ఆపరేషన్ చేయించి మళ్లీ చూపునిచ్చారు. మా జీవితాంతం వీరికి రుణపడి ఉంటాం."

**హాజరైన ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో సర్పంచులు కాశ అంజలి గంగాధర్, కాసం రాజశేఖర్, ఉప సర్పంచ్ అనగందుల శ్రీనివాస్, లయన్స్ క్లబ్ కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్, కోశాధికారి సట్ట సురేష్, పాస్ట్ ప్రెసిడెంట్ ముసుకు కరుణాకర్ రెడ్డి, పాస్ట్ కార్యదర్శి నరహరి, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, కొంచెట్టి తిరుపతి, నరిమెట్ల లక్ష్మి, కాసరపు సతీష్ గౌడ్, నల్యాల లక్ష్మి, నలువాల భాగ్య, వేములవాడ లాస్య, ఎనగందుల కమలాకర్, రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మూడు నెలలు గడుస్తున్న మైలారం రోడ్డు పనులు ప్రారంభం కాకపోవడం పై బిఆర్ఎస్ నాయకుల ఆగ్రహం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 17**

మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం జోగాపూర్ నుండి మైలారం రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు అయితే కొంతమంది కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులు రోడ్డు పనులను బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు అడ్డుకుంటున్నారంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ గ్రామ యువత అధ్యక్షుడు లింగంపల్లి రాజేష్ ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీపేరు చెప్పుకొని తిరిగే కొంత మంది వ్యక్తులు మద్యం సేవించి సోషల్ మీడియా గ్రూపుల్లో సదరు వ్యక్తులతో తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని రాజేష్ ఆరోపించారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియకుండా బీఆర్ఎస్ నాయకులపై అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు.స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ నిర్లక్ష్యం వల్లే జోగాపూర్ నుండి మైలారం రోడ్డు పనులు ముందుకు సాగడం లేదని, రోడ్డు పనులు ప్రారంభించడంలో విఫలమై తిరిగి బీఆర్ఎస్ నాయకులపై నిందలు వేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని భారత రాజ్యాంగం ను కించపరిచే విధంగా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి అయిన సర్పంచ్ నీ కాకుండ ఓడిపోయిన వ్యక్తీ భర్తకు సర్పంచ్ పదవి ఇవ్వుమని సోషల్ మీడియాలో పెట్టడం దళిత సర్పంచ్ విధులకు ఆటంకం కలిగించే విధంగా చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాడి లక్ష్మి, ఉప సర్పంచ్ వేల్పుల మొగిలి, మాజీ పాక్స్ చైర్మన్ ఇందూరి రమేష్, మాజీ సర్పంచ్ గడ్డం తిరుపతి గౌడ్, నాయకులు జాడి నారాయణ, గడ్డం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి విభజన కేసులో ప్రతివాదులకు కోర్టు నోటీసులు

**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం, ప్రజా తీర్పు ) సెప్టెంబర్ 17**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని ఏజెంట్ టు గవర్నమెంట్ (జిల్లా కలెక్టర్) కోర్టులో దాఖలైన ఆస్తి విభజన, ప్రత్యేక స్వాధీనం కేసులో ప్రతివాదులకు కోర్టు నోటీసులు జారీ అయ్యాయి. ా.ా. నంబర్ 291/2025 కేసులో జక్కుల నరేందర్ తదితరులు వాదులుగా, జక్కుల ధనలక్ష్మి తదితరులు ప్రతివాదులుగా ఉన్నారు. కుటుంబ ఆస్తిని విభజించి, తమ వాటాను ప్రత్యేకంగా స్వాధీనం చేసుకునేందుకు వాదులు ఈ దావా దాఖలు చేసినట్లు నోటీసులో పేర్కొన్నారు. ఈ కేసులో జక్కుల ధనలక్ష్మి, జక్కుల సర్వేశ్వరరావు జక్కుల నాగేశ్వరరావు, కలావతి, కరుణలకు నోటీసులు జారీ చేశారు. ప్రతివాదులు 23-10-2026న మధ్యాహ్నం 3:30 గంటలకు కోర్టు ఎదుట వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కావాలని నోటీసులో స్పష్టం చేశారు. నిర్ణీత తేదీన హాజరు కాకపోతే, కేసును వారి గైర్హాజరీలోనే విచారించి మెరిట్ ఆధారంగా నిర్ణయించే అవకాశం ఉందని పేర్కొన్నారు. నోటీసుపై వాది తరఫు న్యాయవాది మాలోత్ ప్రసాద్ సంతకం చేశారు.

## ఇల్లందు ఏరియాజి.యం ఆఫీస్ ఆవరణలో ప్రజా పాలన దినోత్సవం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 17**




పూర్వీకుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చాలంటే ముందు మన సింగరేణి బంగారం కావాలని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ వి.కృష్ణయ్య గారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మరియు సింగరేణి కంపెనీ ఆదేశానుసారం బుధవారం జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిఎం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఉద్యోగులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం జి.యం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ప్రజల అభిప్రాయాలు, ఆశయాలు ప్రతిబింబించేలా ప్రభుత్వ విధానాలు అమలవుతున్నాయి. ప్రజల పాలన -- ప్రజల భాగస్వామ్యం అన్న స్ఫూర్తితో జరుపుకునే ఈ ప్రజా పాలన దినోత్సవం మనందరికీ ప్రత్యేకమైన రోజు అని భారత స్వతంత్ర్యం కోసం మిత, అతి వాదులు, సబ్బండ వర్గాలు వారి వారి మార్గాల్లో పోరాటాలు చేశారన్నారు. అలాగే నిజాం సంస్థానం ఆదీనం నుండి పలు పోరాటాల ద్వారా స్వేచ్ఛ పొందిన తెలంగాణ ప్రాంతం తదనంతరం ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించి0దన్నారు త్యాగాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చుకున్నప్పుడే పూర్వీకుల త్యాగాలను సార్ధకత చేకూరుతుందన్నారు. సింగరేణియులుగా మనకు కేటాయించిన విధులు, భాధ్యతలను సక్రమంగా పాటిస్తూ అది మన రాష్ట్ర, దేశ పురోగతికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (ఇడయం) లక్ష్మణమూర్తి, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజీఎం (ఐ.ఇ.డి) ప్రభాకర్, ఏరియా సేఫ్టీ అధికారి రాందాస్, ఏరియా సర్వే అధికారి రామమూర్తి, ఏరియా పుర్చేసే అధికారి దిలీప్ కుమార్, ఎస్టేట్ అధికారి శివవీర కుమార్, సివిల్ అధికారి వినయ్ సాగర్, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఐ.టి అధికారి చైతన్య, ఎన్విరాల్మెంట్ అధికారి నరసింహారావు, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జే.వెంకటేశ్వర్లు, సీనియర్ పర్సనల్ అధికారి జి.సుధాకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి, సెప్టెంబరు 17 (ప్రజా తీర్పు)**



మియాపూర్: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మియాపూర్ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ జి. శ్రీనివాస్ ఆహ్వానం మేరకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో మిరియాల ప్రీతమ్ పాల్గొన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో పెరియార్ 147వ జయంతి సంబరాలు

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల) సెప్టెంబర్ 17**



భారతదేశ చరిత్రలో వందేళ్ల క్రితమే సామాజిక న్యాయం కోసం పోరాడిన యోధుడిగా పెరియార్ చిరస్థాయిగా నిలిచిపోతాడని వివిధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆత్మాభిమాన ఉద్యమ నాయకుడు పెరియార్ రామస్వామి నాయకర్ 147 వ జయంతి సంబరాలను గురువారం రోజున మంచిర్యాల అంబేద్కర్ విగ్రహం దగ్గర నిర్వహించారు. ఈ సందర్భంగా పెరియార్ చిత్రపటానికి పూలతో అంజలి ఘటించారు. కులం పేరుతో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడానికి ఆయన కాంగ్రెస్ నుంచి బయటపడి జస్టిస్ పార్టీని స్థాపించాడని వారు పేర్కొన్నారు. ఈ దేశ చరిత్రలో తొలిసారిగా బడుగు వర్గాల రిజర్వేషన్ చట్టం ఆయన కృషి ఫలితంగానే వచ్చిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత కల్పిస్తూ 1950లోనే మొదటి రాజ్యాంగ సవరణ సైతం ఆయన పోరాటాల కారణంగానే సాధ్యమైందని తెలిపారు. పెరియార్ చేపట్టిన స్వాభిమాన ఉద్యమాల కారణంగానే 1967 లో బడుగు వర్గాలకు చెందిన అన్నాదురై దేశ చరిత్రలో తొలిసారి ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాగలిగారని తెలిపారు. బడుగు వర్గాల రాజ్యాధికార ఆకాంక్షకు పెరియార్ ప్రతిరూపమని వారు తెలిపారు. నాడు పెరియార్ చేపట్టిన ఉద్యమాల కారణంగానే దక్షిణ భారతదేశం వివక్షను ఎదిరించి సగర్వంగా నిలిచిందని వారు తెలిపారు. ఈ దేశంలో మనువాద వ్యతిరేక పోరాటాలకి పెరియార్ అందించిన చైతన్యమే పునాది అని వారు తెలిపారు. పెరియార్ అందించిన స్ఫూర్తితో రాబోయే రోజుల్లో బీసీ,బడుగు వర్గాలు తమ సామాజిక న్యాయ హక్కుల కోసం ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. బడుగు వర్గాలు కోరుకున్న కులగణనని సక్రమంగా నిర్వహించడంలో మోడీ సర్కారు విఫలమవుతున్నదని విమర్శించారు. కులగణన సమర్థవంతంగా పూర్తిచేసి ఆయా వర్గాలకు జనాభా ప్రాతిపదికన సామాజిక న్యాయం అందించడానికి పాలకులు ముందుకు రావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవి పోచన్న, ఏ ఐ వై ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్, సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు సమ్మ్మ రాజన్న, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు దేవి సత్యం, మానవ వికాస వేదిక జిల్లా కార్యదర్శి మాడిశెట్టి సత్యనారాయణ, సామాజిక ఉద్యమకారులు మోతె రామదాసు, యుగంధర్ సాయి, వేముల కిరణ్, సాయి కుమార్ గౌడ్, షబ్బీర్ పాషా, పాటి రాజు, సురమల్ల రాంచందర్, రావిళ్ళ వర్షిత్, మంతెన రాయమల్లు, ఆవిడపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అస్తిత్వ పోరాట ప్రతీక తెలంగాణ..

- డి సి సి అధ్యక్షుడు గాజంగి నందయ్య...

**( కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 17.**



సాయుధ పోరాటం నుండి రైతాంగ పోరాటం వరకు మరువలేని చరిత్ర తెలంగాణదని,

తెలంగాణ రాష్ట్రం అంటే ఒక భౌగోళిక ప్రాంతం మాత్రమే కాదని అస్తిత్వ పోరాటానికి ప్రత్యేకగా తెలంగాణ నిలుస్తుందని డీసీసీ అధ్యక్షుడు గాజంగి. నందయ్య అన్నాడు. .పీసీసీ పిలుపు మేరకు తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ పోరాట యోధులకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రముఖులకు, జర్నలిస్టులకు, ప్రజలకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 17 సెప్టెంబర్ 1948 సంవత్సరంలో తెలంగాణ నిజాం చెర నుండి విముక్తి పొంది, అఖండ భారత్ లో విలీనమైంది ఈ రోజు అని గుర్తు చేశారు. ఇంతటి ప్రాముఖ్యత గల సెప్టెంబరు 17వ తేదీని "తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం"గా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్రం అనేది ఒక భౌగోళిక స్వరూపం మాత్రమే కాదని ఇది ఒక అస్తిత్వ పోరాటానికి ప్రతీక అని మంత్రి అన్నారు. అనాదిగా అణగదొక్కబడిన తెలంగాణ ప్రాంతంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం దశాబ్దాలుగా పోరాటాలు నిరంతరం కొనసాగాయని అన్నారు. నాటి ప్రఖ్యాతి గాంచిన "తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం" నుండి నేటి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు వరకు ఉవ్వెత్తున చేసిన అనేక పోరాటాలు చరిత్రలో ప్రసిద్ధిగాంచాయని అన్నారు. తెలంగాణ గడ్డపై జన్మించి ఈ ప్రాంతాన్ని సుసంపన్నం చేసిన ఆనాటి వీరయోధులకు జోహార్లు అర్పిస్తున్నమని అన్నారు . ఈ నేపథ్యంలో ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, చైర్మన్ నారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల. జ్యోతి లక్ష్మన్, పీసీసీ సెక్రటరీ బండ శెంకర్, పీసీసీ సేవాదళ్ సెక్రటరీ బోగోజీ. ముకేష్ ఖన్నా, సెల్ కన్వీనర్ చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్, అధ్యక్షులు భార్గవ్, జగిత్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాల ముకుందశీ, రాయికల్ అధ్యక్షులు రవీందర్ రావు, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నవరాత్రుల సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం

- వెయ్యి మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ

**షాపూర్‌నగర్: సెప్టెంబర్ 17 (ప్రజా తీర్పు )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్‌నగర్ హెచ్‌ఎంటీ సొసైటీ కమిటీ హాల్‌లో వినాయక నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులందరూ కలిసి వెయ్యి మందికి పైగా భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ఆనందంగా ఉందని కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని వేడుకున్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో షాపూర్‌నగర్‌కు చెందిన హెచ్‌ఎంటీ సొసైటీ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, సెప్టెంబరు 17 (ప్రజాతీర్పు)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, అంజయ్య నగర్ డివిజన్‌లో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ను ఆవిష్కరించిన ...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలను, వారి అమరత్వ స్ఫూర్తిని స్మరించుకున్నారు. భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ 'ఆపరేషన్ పోలో' ద్వారా నిజాం మెడలు వంచి, హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేశారు. దీనికి గుర్తుగానే ప్రతి ఏటా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర్యం కోసం, స్వతంత్ర భారత్‌లో విలీనం కోసం ప్రాణాలర్పించిన పోరాట యోధులను స్మరించుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి పద్మ, జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు సాగర్, సీనియర్ నాయకులు వినయ , ఓబుల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సరోజ, ఆమని, కిషన్ సింగ్, ఆత్మారం, ముకేష్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా

**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు సుజాతనగర్) సెప్టెంబర్ 17**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సుజాతనగర్ మండలం సిరిపురంలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కూరపాటి రామారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు నరేంద్ర మోదీ దేశ అభివృద్ధి కోసం చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మాజీ ఓబీసీ మండల అధ్యక్షుడు ఉబ్బనపల్లి వినీల్ కుమార్, కసనబోయిన రాజయ్య, ఈశ్వర్ గౌడ్, ఎం. పుల్లారావు, పూర్ణచంద్రరావు, సతీష్, జోగారావు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న సన్నిధిలో ఆస్కార్ విజేత చంద్రబోస్ ప్రత్యేక పూజలు

### కుటుంబ సమేతంగా మొక్కుల చెల్లింపు

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) సెప్టెంబర్ 17**



వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని ప్రముఖ తెలుగు సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత కనకండ్ల సుభాష్ చంద్రబోస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఇటీవలే వివాహమైన తన కుమారుడు, కోడలితో కలిసి ఆలయానికి విచ్చేసిన చంద్రబోస్ దంపతులు, కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా కోడె మొక్కు చెల్లించుకోవడంతో పాటు అభిషేకం, నిత్య కల్యాణం తదితర ఆర్జిత సేవల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు, అర్చకులు వారికి వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ ఈవో రమాదేవి వారికి స్వామివారి శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదములు, అందజేసి సత్కరించారు. వేములవాడ రాజన్న మా ఇలవేల్పు: గేయ రచయిత చంద్రబోస్ ఈ సందర్భంగా చంద్రబోస్ మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు: ?కులదైవం రాజన్న: "వేములవాడ రాజరాజేశ్వర స్వామి మా ఇంటి ఇలవేల్పు, కులదైవం. చిన్నతనంలో మా అమ్మానాన్నలు నన్ను ఇక్కడికి తీసుకువచ్చేవారు. ఇప్పుడు మా అబ్బాయి వివాహం తర్వాత మొదటిసారి దైవదర్శనం కోసం ఆనవాయితీ ప్రకారం కుటుంబంతో సహా రాజన్న సన్నిధికి వచ్చాం. చిన్నప్పుడు చూసిన ఆలయాన్ని మళ్లీ ఇలా కుటుంబంతో కలిసి దర్శించుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది." ?దర్శనం ఏర్పాట్లపై సంతృప్తి: "ఆలయ ఈవో రమాదేవి గారు, సిబ్బంది, అర్చకులు మాకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దగ్గరుండి దర్శనం చేయించారు. మా మొక్కులన్నీ సజావుగా చెల్లించుకున్నాం. సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు." ?31 ఏళ్ల ప్రస్థానం -- రాజన్నపై ప్రత్యేక గీతం: "సినీ రంగంలో నా ప్రస్థానం ప్రారంభమై 31 ఏళు పూర్తయ్యాయి. ఇప్పటివరకు దాదాపు 890 సినిమాల్లో 3,800కు పైగా పాటలు రాశాను. గతంలో శివునిపై రాసిన, పాడిన భక్తి గీతాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటున్నాను. వేములవాడ రాజన్న చరిత్ర, క్షేత్ర విశిష్టతను ప్రతిబింబించేలా, అందరికీ అర్థమయ్యే సరళమైన భాషలో భక్తిభావం ఉట్టిపడేలా త్వరలోనే వేములవాడ రాజన్నపై ఒక అద్భుతమైన పాటను రచిస్తాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రబోస్ కుటుంబ సభ్యులు, ఆలయ అధికారులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.




## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఘనంగా జాతీయ పతాకావిష్కరణ

**కోరుట్ల, సెప్టెంబర్ 17 (ప్రజాతీర్పు)**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో గురువారం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి వసంత తిరుమల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను అధికారులు, ప్రజాప్రతినిధులు వివరించారు.ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పౌర సేవలను మెరుగుపరచడంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ టి. అరుణ్ కుమార్, వైస్ చైర్మన్ మొహమ్మద్ షాహిద్ పాల్గొన్నారు.వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది కార్యక్రమానికి హాజరయ్యారు.జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజాసేవలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## అంబేద్కర్ చౌరస్తాలో గణపయ్య మహోత్సవాలు.. 4వ రోజు పూజలు ఘనంగా ముగింపు.

**మేడిపల్లి, సెప్టెంబర్ 17. (ప్రజాతీర్పు):**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో యువ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపయ్య ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి వినాయకుడిని భక్తులు ఆరాధించారు. ప్రాంతీయ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై గణపయ్యకు మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. యువ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, గణపయ్య ఆశీస్సులతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని కోరుకున్నారు. ప్రతి సంవత్సరం మరింత వైభవంగా ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైసగాళ్ల శివ, చిన్నిగాళ్ల శ్రీకాంత్, ఎర్రమైసీగారి రాజు, దానగాళ్ల సురేష్, గడ్డం రాజు, పల్లెర్ల బాలకృష్ణ, చిన్నిగాళ్ల రజినీకాంత్, విఘ్నేష్, శ్రీమదన్ పాల్గొన్నారు.



## జమ్మికుంటలో వైభవంగా గణేష్ నవరాత్రి అన్నదాన కార్యక్రమం

**జమ్మికుంట, సెప్టెంబర్ 17 ప్రజాతీర్పు**

స్థానిక ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం రోజున భారీ మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి మండపం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన వితరణను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు లేంకలపల్లి శరత్ కుమార్ మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రుల సందర్భంగా పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. సిద్ధి బుద్ధి ప్రదాత అయిన ఆ లంబోదరుని దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆర్య వైశ్య సంఘం ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, మహిళలు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులందరూ క్రమశిక్షణతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సంఘం నాయకులు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగ కళాకారుల ములుగు జిల్లా కమిటీ ఎన్నిక

**ములుగు జిల్లా 17 సెప్టెంబర్ (ప్రజా తీర్పు న్యూస్ ప్రతినిధి ):**



తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగ కళాకారుల ములుగు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా మార్తా రవి, ప్రధాన కార్యదర్శిగా బోడ కిషన్ నాయక్ ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా పాటల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లడం తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగ కళాకారుల ప్రధాన విధుల్లో ఒకటి. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కళాకారులు కీలక పాత్ర పోషిస్తున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు మార్తా రవి, ప్రధాన కార్యదర్శి బోడ కిషన్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పాటలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రజలకు చేరువ చేయడంతో పాటు కళాకారుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి, కళాకారుల ప్రతిభకు తగిన గుర్తింపు తీసుకురావడానికి నూతన కమిటీ కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు మార్తా రవి, ప్రధాన కార్యదర్శి బోడ కిషన్ నాయక్‌కు పలువురు కళాకారులు, ఉద్యోగులు, సాంస్కృతిక రంగ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట )సెప్టెంబర్ 17**



వెల్జిపురం గ్రామంలో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు భూమిని గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మరియూ తహసీల్దార్ సురేష్ తో కలిసి సంయుక్తంగా స్థలాన్ని పరిశీలించిరూ ప్రభుత్వ భూమి లభ్యత, రోడ్డు సౌకర్యం, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారంగా సబ్ స్టేషన్ గ్రామానికి అత్యవసరమని, గత ఆరు నెలల క్రితం గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకుపోగా తక్షణమే స్పందించి వెల్జిపురం గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరుకు విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రఘు, జీపీవో రమేష్ , ఏఈ లు నగేష్ , నవీన్ , లైన్ ఇన్స్పెక్టర్ రాజేశం , లైన్ మెన్ కనకయ్య, అసిస్టెంట్ హెల్పర్ నరేష్ , గ్రామ పంచాయతీ సిబ్బంది కిషోర్, మరియు ఒరెం భార్గవ్ రెడ్డి , వేములవాడ రమణాచారి , రెవెన్యూ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ రాజన్న క్షేత్రంలో 3వ విడత అఖిల భారత వేద పరీక్షలు

- సిలబస్ సమీక్ష పూర్తి, త్వరలో త్రిభాషా నోటిఫికేషన్ విడుదల

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) సెప్టెంబర్ 17**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేదికగా త్వరలో మూడోసారి జరగబోయే అఖిల భారత వేద, శాస్త్ర, స్మార్త పరీక్షల నిర్వహణకు ఆలయ యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. వేద పరిరక్షణ, ఆర్ష ధర్మ పరివ్యాప్తి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ, వేములవాడ దేవస్థానం సంయుక్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ పరీక్షలను నిర్వహించనున్నాయి. భీమేశ్వర సదన్‌లో జాతీయ స్థాయి సమీక్షా సమావేశం ఈ పరీక్షల పాఠ్యప్రణాళిక (సిలబస్) సమీక్ష కోసం క్షేత్ర పరిధిలోని భీమేశ్వర సదన్ సమావేశ మందిరంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ పండితులు డాక్టర్ ముష్టి పవన్ కుమార శర్మ, అధర్వవేద పరీక్షాధికారి శ్రీ తువ్వూరి ఫణి యాజులు పాటు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి విచ్చేసిన ఉద్దండ వేద పండితులు, పరీక్షా నిర్వహణ కమిటీ ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి రమాదేవి గారితో సమావేశమై, పరీక్షల నిర్వహణ తీరుతెన్నులు, వసతి ఏర్పాట్లు మరియు విధివిధానాలపై సమగ్రంగా చర్చించారు.

### ఈ పరీక్షల ప్రధాన విశేషాలు

జాతీయ స్థాయిలో ఏకరూప పాఠ్యప్రణాళిక: దేశంలోని వేర్వేరు ప్రాంతాలు, పాఠశాలల్లో విద్యార్థులు వేర్వేరు పద్ధతుల్లో వేదాధ్యయనం చేస్తుంటారు. పరీక్షా విధానంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల గ్రంథాలను క్రోడీకరించి విద్యార్థులందరికీ ఆమోదయోగ్యమైన, అత్యున్నత ప్రమాణాలతో కూడిన సమగ్ర పాఠ్యప్రణాళికను ఈ సదస్సులో ఖరారు చేశారు. చతుర్వేదాలు, శాస్త్ర, స్మార్త పరీక్షలు: నాలుగు వేదాలైన ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వవేదాలతో పాటు స్మార్తం, వివిధ వేద శాస్త్రాలలో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ గుర్తింపు - జయపత్రిక విశిష్టత: సాధారణంగా దేశంలో ప్రైవేట్ సంస్థలు, పండిత పరిషత్‌లు మాత్రమే ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తుంటాయి. అయితే, రాజన్న అనుగ్రహంతో ప్రభుత్వ బాధ్యతగా దేవాదాయ శాఖ, ఆలయ దేవస్థానం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించడం విశేషం. జాతీయ స్థాయి పండితులను పరీక్షాధికారులుగా నియమించి అత్యంత నిర్దుష్టంగా, పారదర్శకంగా పరీక్షలను జరుపుతారు. ఇక్కడ ఉత్తీర్ణులై దేవస్థానం తరపున 'జయపత్రిక' (సర్టిఫికెట్) అందుకున్న విద్యార్థికి దేశంలో ఎక్కడికి వెళ్లినా విశిష్టమైన ప్రభుత్వ గుర్తింపు, ఉన్నతమైన పండిత గౌరవం లభిస్తాయి.

### తెలుగు, హిందీ, ఇంగ్లీషుల్లో పేపర్ నోటిఫికేషన్

దేశంలోని అన్ని ప్రాంతాల విద్యార్థులు, అధ్యాపకులకు సమాచారం చేరేలా ఈ పరీక్షలకు సంబంధించిన పూర్తి నోటిఫికేషన్‌ను తెలుగు, హిందీ, ఇంగ్లీష్---ఈ మూడు భాషలలో ప్రముఖ దినపత్రికల ద్వారా విడుదల చేయనున్నారు.

### అధికారిక వెబ్‌సైట్‌లో సమగ్ర వివరాలు

పరీక్షలు ఎప్పుడు జరుగుతాయి? ఎలా దరఖాస్తు చేసుకోవాలి? పాఠ్యప్రణాళిక ఏమిటి? పరీక్షా కేంద్రానికి ఎలా చేరుకోవాలి? వసతి ఎక్కడ కల్పిస్తారు? ఎవరిని సంప్రదించాలి? వంటి సమగ్ర వివరాలన్నింటినీ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ ష్ట్రజూం://జవఎబశ్రీఖఝుస్ఫ్‌వఎజూశ్రీవ్.వశ్రీఖఅస్త్రుఅఖ.స్త్ర శీజ.ఱఅ/ నందు గల 'వేద పాఠశాల' విభాగంలో త్వరలోనే అప్‌లోడ్ చేయనున్నారు. ఈ అరుదైన సువర్ణావకాశాన్ని దేశవ్యాప్తంగా ఉన్న వేద విద్యార్థులు, అధ్యాపకులు సద్వినియోగం చేసుకొని, రాబోయే తరాలకు వేద జ్ఞానాన్ని అందించాలని, రాజరాజేశ్వర స్వామి వారి పరిపూర్ణ అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ అధికారులు, పండిత ప్రముఖులు పిలుపునిచ్చారు.



## మాయ మాటలు చెప్పిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం

**నర్సంపేట సెప్టెంబర్ 17 ప్రజా తీర్పు ప్రతినిధి**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మరియు మూడు లక్షల రూపాయలతో గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు ఇస్తామని మాయ మాటలు చెప్పి ఇవ్వని పక్షంలో...గతంలో బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణం చేసుకొని ఈ ఇల్లు ఆగిపోయిన వారిని మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం నేడు స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి దగ్గరికి తీసుకువెళ్లి కల్పించగా అతి త్వరలోనే వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది..ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ ... 18వ వార్డు లో బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మించుకొని ఆగిన వారికి ఇ మరియు స్థలం ఉన్న నిరుపేదలకు గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారు ఇంద్రమ్మ ఇళ్ల పథకంలో ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని.. ఈ సందర్భంగా వారికి 18వ వార్డు ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు..18వ వార్డులో 36 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు నిర్మాణం జరుగుతుండటంతో.. అదేవిధంగా బ్రహ్మంగారి టెంపుల్ ముందు బీటీ రోడ్డు రహదారి పూర్తిగా దెబ్బతిన్నదని వారి దృష్టికి తీసుకువెళ్లగా..అతి త్వరలోనే దసరా లోపు రోడ్డు పనులు పూర్తి చేస్తానని వారు హామీ ఇవ్వడం జరిగింది అన్నారు.. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్కర్స్ రమేష్,వార్డు అధ్యక్షులు బీట్ల మనోహర్,వార్డు ఉపాధ్యక్షులు నకినబోయిన మహేష్,కాంగ్రెస్ నాయకులు కందకట్ల వీరేశం,వార్డు యూత్ అధ్యక్షులు బత్తుల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు...



## ఇంటి ఇంటికి భజన, ప్రతి గుడిలో భజన.తుప్పత్ ఆనంద్ నివాసంలో ఘనంగా వినాయక భజన.

కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి తదితరులు.

**మేడిపల్లి, సెప్టెంబర్ 17 ( ప్రజాతీర్పు ):**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీలో నారద మహతి భజన మండలి సత్సంగం గురూజీ భవాని శంకర్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 3వ రోజు తుప్పత్ ఆనంద్ ఉమా దేవి నివాసంలోనే శ్రీ గణపతి మండపం వద్ద వినాయక భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ భజన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బోడుప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు తలారి రవి, జిఎస్ బానుకుంటా వేణు, పీర్జాదిగూడ బిజెపి డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ , యువ మోర్చా నాయకులు, గోమాత రక్షకులు బండారి పవన్ , బోడుప్పల్ నగర్ కార్యవాహ రాంరెడ్డి , భాగ్యనగర్ గణేష్ ఉత్సవసమితి బోడుప్పల్ కన్వీనర్, కో కన్వీనర్ సభ్యులు ఉప్పరి విజయ్, పద్మ, ప్రగతి , సత్యం ,అరుణ్ , జిల్లా ఎండోమెంట్ సెల్ కన్వీనర్ కరుణాకర్, బోడుప్పల్ వీరశైవ లింగాయత్ బసవ మండపం అధ్యక్షులు నాగేందర్ పాటిల్, విజయ్ కుమార్, జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ దాసరి మహేష్ , వివిధ కాలనీల మిత్రులు, మహిళలు యువకులు ఎంతో భక్తి శ్రద్ధలతో భజన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురూజీ భవాని శంకర్ మాట్లాడుతూ మనం ప్రతి ఒక్కరం మట్టి గణపతిని పూజించాలని, పూజలో కూడా ఎలాంటి ప్లాస్టిక్ వస్తువులు వాడకూడదని సహజంగా దొరికే పూలు గరిక ఆకులతో పూజ పూజ కార్యక్రమాలు నిర్వహించాలని భక్తులకు పిలుపునిచ్చారు. అనంతరం తుప్పత్ ఆనంద్ మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద సినిమా పాటలు, వేయకుండా, భక్తి పాటలతో పాటు, భజన, మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే నృత్య ప్రదర్శనలు వంటి కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.



## మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**హుస్నాబాద్ సెప్టెంబర్ 17 రవీందర్ ప్రజా తీర్పు**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం అని ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ చైర్మన్ తో పాటు పాలకవర్గ, కోఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్, జాతీయ నాయకుల చిత్రపటాలతో పాటు జాతిపిత గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చైర్ పర్సన్ దండి లక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు చెన్న బోయిన అనూష, బూరుగు లత, కొండ రజిత , పిల్లి తిరుపతి , బొలిశెట్టి రాజు, సావుల మంజుల, పూదరి వరప్రసాద్, కేశవేని రమేష్, వైద్యం కిరణ్ ప్రసాద్, గాదెపాక రవీందర్ , బత్తుల స్వరూప, గోపగోని శోభన్ బాబు, కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ హసన్, మారుపాక గ్లోరీనాతో పాటు పురపాలక సంఘ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని ఇంటర్ విద్యార్థి బలవన్మరణం

**హుస్నాబాద్ సెప్టెంబర్ 17 రవీందర్ ప్రజా తీర్పు**



ఉరి వేసుకుని ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి బలవన్మరణానికి పాల్పడిన ఘటన హుస్నాబాద్ లో జరిగింది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు... సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శాంతినగర్ లో నివాసం ఉంటున్న గూడ పద్మ - కీర్తిశేషులు శ్రీనివాస్ రెడ్డికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పద్మ భర్త శ్రీనివాస్ రెడ్డి చాలా కాలం క్రితం మరణించడంతో కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నది. కుమారుడు గూడ నిఖిల్ రెడ్డి (17) తెలంగాణ మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అయితే కుటుంబంలో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో, చదువుల నిమిత్తం ప్రైవేటు కళాశాలలో చదివించేందుకు డబ్బులు ఇవ్వాలని ఆమె కుమారుడు తరచూ కోరేవాడు. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించి, ఆమె తన కుమారుడిని మందలించేది. పెద్ద కూతురు ప్రేమ వివాహం చేసుకొని ఉండగా ఆమె భర్త మరణించాడు. ఇలా బాధపడుతున్న పద్మ ఒక్కతే తన ఇంటి వద్ద ఉండేదని, ఆర్థిక ఇబ్బందులు మరియు కుటుంబంలోని ఇతర సమస్యల కారణంగా తన జీవితం పై విసుకు చెంది తాను చనిపోతానని తరచూ నిఖిల్ చెప్పేవాడని, ఈ క్రమంలో బుధవారం రాత్రి గం. 9:30 లకు తల్లి అయిన గూడ పద్మ వీధిలో ఉన్న గణేష్ మండపం వద్దకు వెళ్లగా ఇంట్లో ఒంటరిగా ఉన్న కుమారుడు నిఖిల్ ఇంటిలోని సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడని ఫిర్యాదురాలు గూడ పద్మ తెలుపగా కేసు నమోదు చేసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. కాగా పంచనామా నిర్వహించిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఎదిగిన కొడుకు తనువు చాలించడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.



## మహిళల ఆర్థికాభివృద్ధికి బ్యాంక్ సేవలు దోహదం

**హుస్నాబాద్ సెప్టెంబర్ 17 రవీందర్ ప్రజా తీర్పు**

మహిళలు స్వయం సమృద్ధి సాధించడంలో బ్యాంకుల పాత్ర కీలకమని, వాటి సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కరీంనగర్ డిఆర్‌డిఓ పిడి మచ్చ గీత తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఇండియన్ బ్యాంక్' శాఖను గురువారం ఆమె ప్రారంభించారు.గ్రామీణ ప్రాంత మహిళలు, రైతులు బ్యాంకు అందిస్తున్న వివిధ రకాల రుణ సదుపాయాలను వాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ సుధాకర్ రావు మాట్లాడుతూ.. ఖాతాదారులకు వేగవంతమైన, విశ్వసనీయమైన డిజిటల్ సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రావడం పట్ల సర్పంచ్ జంగ శిరీష హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్, ఐకేపీ ఏపీఎం రజిత, పలువురు సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, బ్యాంక్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఖజానాకు 'కాసులు.. పేదలకు 'కన్నీళ్లు

- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నోట్లో బెల్లం పెట్టి- కంట్లో కారం చల్లారు
- బెల్లంపల్లి జీవో 76 పట్టాల పంపిణీకి కాంగ్రెస్ సర్కార్ బ్రేక్
- రాజకీయ చదరంగంలో పేదవాడి ఇల్లు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 17**




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని యంసిపిఐయు పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణ వాసుల సొంతింటి కలపై కాంగ్రెస్ ప్రభు త్వం చన్నీళ్లు కుమ్మరించిందని, దశాబ్దాలుగా సింగరేణి భూముల్లోనివసిస్తున్న పేద, మధ్యతరగతి వర్గాలకు భూమి హక్కు లు కల్పిస్తూ విడుదల చేసినజీవో 76 అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం డెడ్ లాక్ నెలకొల్పిందని,గత ప్రభుత్వం హయాంలో ఊరించి.. ఉప్పించి.. సగం మందికి పట్టాలిచ్చి చేతులు దులుపుకోగా, ఇప్పుడు వచ్చిన కొత్త ప్రభుత్వం అసలు ఆ ఊసే ఎత్తడం లేదని, దీంతో వేలాది రూపాయలు చలానా కట్టిన బాధితులు మా పట్టాలు మాకు ఇస్తారా? లేక మేము కట్టిన సొమ్ము మాకు వాపస్ ఇస్తారా అంటూ తీవ్రమైన ఆందోళనకు,గురవుతున్నారని,అప్పులు తెచ్చి మరి కట్టి,ఇప్పుడు ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని, గత ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో 76 కింద క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేసిందని,125 గజాల పైబడిన స్థలాలకు ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ ధర ప్రకారం వేలాది మంది బాధితులు వెయ్యి రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు చలానాలు,చెల్లించారని, రెక్కాడితే గానీ డొక్కాడని సామాన్యులు, తమకున్న కొద్దిపాటి బంగారాన్ని తాకట్టు పెట్టి, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర ఎక్కువ వడ్డీకి అప్పులు తెచ్చి మరీ ప్రభుత్వానికి డబ్బులు కట్టారని,డబ్బులు కట్టి దాదాపు మూడేళ్లు గడుస్తున్నా,పేదల చేతిలో కేవలం చలానా రశీదులు తప్ప పట్టా సర్టిఫికేట్లు లేవని,రాజకీయ చదరంగంలో పేదవాడి ని పావుల వాడుకుంటూ వారి కలల్ని కలగానే మిగులుస్తున్నారని, గతంలో అప్పటి మంత్రులు బెల్లంపల్లికి వచ్చి వందలాది మందికి పట్టాలు పంపిణీ చేసి ఫోటోలకు ఫోజులిచ్చారని, అయితే, మిగిలిన వేలాది మందికి పట్టాలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు చెబుతున్నా, ఎందుకు ఇవ్వడం లేదో వారికే తెలియాలని,ఎవరి ప్రభుత్వం వస్తే వారి నేతల ఫోటోలతో ఇస్తాం అనే రాజకీయ పంతం కారణంగానే పట్టాల పంపిణీ ఆగిపోయిందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంత కాలమైన ఒక్క కొత్త పట్టాను కూడా పంపిణీ చేయకపోవడంపై బాధితుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని, పట్టా చేతిలో లేకపోవడం వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సొంత స్థలం ఉన్నా పత్రాలు లేక ఇల్లు కట్టుకోవడానికి లేదా రిపేరు చేసుకోవడానికి బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని,ఆస్తిని పిల్లల పేరు మీద రాయాలన్నా, అత్యవసరానికి అమ్ముకోవాలన్నా పట్టా లేక రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తిరస్కరణ ఎదురవు తోందని,ఆందోళనలో ప్రజలు రేపు సింగరేణి యాజమాన్యం గానీ, ప్రభుత్వం గానీ స్థలం ఖాళీ చేయమంటే దిక్కెవరని స్థానికులు,భయపడుతున్నారని,బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ తక్షణమే స్పందించి, పట్టాలిప్పించాలని, ప్రభుత్వాలు మారినా ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉందని,జీవో 76 బాధితులను ఏకం చేసి స్థానిక ఎమ్మెల్యేపై మరియు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని, చలానాలు కట్టిన రశీదులను ప్రదర్శిస్తూ నిరసనలకు సిద్ధమవుతామని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి మరియు జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి స్పందించి, పెండింగ్లో ఉన్న పట్టాలను వెంటనే పంపిణీ,చేయాలని, అప్పులు చేసి చలానాలు కట్టిన వారు, ఇప్పుడు ఆ అప్పులకు వడ్డీలు కట్టలేక, ఇటు పట్టా రాక రెండు విధాలా,నష్టపోతున్నారని,ఇది ప్రజా ప్రభుత్వమా లేక పేదలను పీడించే ప్రభుత్వమా అని, వెంటనే పట్టాలి ఇవ్వకపోతే యంసిపిఐ(యు)పార్టీ నేతృత్వంలో ప్రజా ఉద్యమం,చేస్తామని, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ను దిగ్బంధం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,నాయకులు తొగరి రాహుల్,సంభోజి రాజేష్,అరుణ్, వంశీ,రామకృష్ణ, శేఖర్,అజయ్, రాధ, లక్ష్మీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఘనంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

- మరణానంతరం డ్యాగల శ్రీనివాస్ నేత్ర, అవయవ దానానికి ప్రోత్సాహకరం
- పాల్గొన్న స్థానిక ఎస్సై రాజన్ బాబు, ఉమ్మడి వరంగల్ జిల్లా సదాశయ ఫౌండేషన్ కమిటీ సభ్యులు

**నర్సంపేట సెప్టెంబర్ 17 ప్రజా తీర్పు ప్రతినిధి**



వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్టీవో) ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ మరియు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను బీసీ సంక్షేమ సంఘం, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు, బీసీ నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సదాశయ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ గోవిందు కుమారస్వామి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో స్థానిక నర్సంపేట సబ్ ఇన్స్పెక్టర్ రాజన్ బాబు, సదాశయ ఫౌండేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్. దళపతి, అంతర్జాతీయ వన ప్రేమ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి లు పాల్గొన్నారు. మొదటగా ప్రకృతికి ఆధారం వృక్ష సంపద జీవనాధారం కావున ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వృక్ష సంపదను పెంచాలని కోరుతూ జన్మదినం సందర్భంగా ఒక మొక్కను నాటడం జరిగిందని అంతర్జాతీయ వన ప్రేమ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా అవయవ దానం గురించి ఎస్సై రాజన్ బాబు మాట్లాడుతూ డ్యాగల శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ఆయన మరణానంతరం నేత్ర, అవయవ మరియు శరీరం డోనేట్ చేస్తానని ముందుకు రావడం సమాజానికి మంచి సంకేతం అని కొనియాడారు. అంతేకాకుండా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ దానం గురించి సమాజానికి అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం సదాశయ ఫౌండేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ దళపతి మాట్లాడుతూ... నేత్ర, అవయవ, శరీర, చర్మదానం బీసీ నాయకులు, ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్టీవో) చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ కు అవగాహన కల్పించగా శ్రీనివాస్ తో పాటు చింతల కళావతి, పిట్టల కవిత లు ముందుకు వచ్చి నేత్ర దానం డోనేట్ చేయడానికి ముందుకు వచ్చారని వారికి ఎస్సై రాజన్ బాబు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అంతర్జాతీయ వన ప్రేమ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య లు ప్రశంస పత్రాలు, ఐడి కార్డులు ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్యాగల శ్రీనివాస్ మాతృమూర్తి డ్యాగల రమణమ్మ ముదిరాజ్ , సతీమణి స్వరూప ముదిరాజ్, సోదరుడు డ్యాగల శ్యామ్ ప్రసాద్ – శారద ముదిరాజ్, కుమారులు కమల్ సాయి ముదిరాజ్, రామ్ చరణ్ సాయి ముదిరాజ్, అంతర్జాతీయ వనప్రేమి అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య, సదాశయ ఫౌండేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ సిహెచ్ దళపతి, జిల్లా జనరల్ సెక్రటరీ జి. కుమారస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి, బహుజన నాయకుడు ఈదుల కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా నాయకులు, పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్, కూస సుదర్శన్, మేరుగు శంకర్ లింగం, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, బీసీ నాయకులు చీర వెంకట్ నారాయణ, శీరంశెట్టి రాజేందర్ పెరక, గుర్రం రవి, నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, ఓడపెల్లి గోవర్ధన్, చింతల కళావతి, పిట్టల కవిత, దూదిమట్ల కొమురమ్మ లు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు

**వినోద్, ప్రజా తీర్పు,?మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 :**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు ఆయన తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ?కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఉప్పల్ డీసీపీ సురేష్ కుమార్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డిలు ముఖ్య అతిథికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రసంగంలోని ముఖ్య ముఖ్యాంశాలు:**

త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ: మనకు లభించిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఎంతోమంది మహనీయుల అసమాన త్యాగాల ఫలితమని, వారి పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయికి ప్రభుత్వ పథకాలు: జిల్లాలో ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకు అందించడంలోనూ, అన్ని రంగాల అభివృద్ధిలోనూ కలెక్టర్ మను చౌదరి, జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అభినందించారు. సంక్షేమ పథకాల అమలు: ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా మహిళా శక్తి, రైతు భరోసా, మహిళా ఆర్థికాభివృద్ధి, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, అంగన్‌వాడీల నిర్వహణ, మహిళలు–చిన్నారుల భద్రత కోసం 'టీ సేఫ్' (౧–ఘుటవ) యాప్ వంటి పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. సమతుల్య అభివృద్ధి లక్ష్యం: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల స్ఫూర్తితో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి సమతుల్య అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాలను సాకారం చేసుకోవాలని సూచించారు. ?ఈ వేడుకల్లో జిల్లా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీఏ కమిటీ సభ్యులు జైపాల్ రెడ్డి, డీఆర్ఓ మాలతితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంసీలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం....

**శేరిలింగంపల్లి, సెప్టెంబరు 17 (ప్రజా తీర్పు)**



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీఎంసీ కమిషనర్ సృజన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించారు. ప్రజాసేవ, పారదర్శకత, జవాబుదారీతనంతో మెరుగైన పౌర సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధిపతులు, సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన జిల్లా ఎస్పీ నరసింహ

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి)సెప్టెంబర్ 17**



ప్రజపాల దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు వేడుకలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు జాతీయ జెండా ఎగురవేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచారు. అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఎస్పీ లు ప్రసన్న కుమార్, రవి, సిఐ లు వెంకటయ్య, రామారావు, లక్ష్మినారాయణ, మగ్దుం అలి, ప్రవీణ్ కుమార్, నారాయణరాజు, జానయ్య, రాజశేఖర్, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఆశీర్వాదం..

### బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి అడ్లూరి..

### గొల్ల,పెల్లి మండలంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ సుడిగాలి పర్యటన..

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) సెప్టెంబర్ 17**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గురువారం సుడిగాలి పర్యటన నిర్వహించి నూతన వధూవరులను ఆశీర్వదించడంతోపాటు ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను పరామర్శించడంతోపాటు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మంత్రి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. గొల్లపెల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన సంగ్గెం తిరుపతి కుమార్తె అభినయశ్రీ వివాహము నితిన్ తో ఇటీవల జరగగా నూతన దంపతులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం లక్ష్మీపూర్ గ్రామంలో ఆశీర్వదించారు. నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. గొల్లపెల్లి మండలం మల్లన్న పేట గ్రామానికి చెందిన భీమ రాజమల్లు కుమారుడు భీమ రెడ్డి ఇటీవల మరణించగా రాజమల్లు కుటుంబాన్ని మంత్రి అడ్లూరి పరామర్శించారు. మల్లన్న పేట గ్రామానికి చెందిన నస్పూర్ రాజన్న ఇటీవల మరణించగా రాజన్న కుమారుడు సాయితో పాటు వారి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. మల్లన్న పేట గ్రామానికి చెందిన గుండా సురేష్ ఇటీవల మరణించగా సురేష్ అన్న గుండ రాజన్న తో పాటు వారి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మల్లన్న పేట గ్రామానికి చెందిన మద్దెల గోవర్ధన్ ప్రమాదవశాత్తు చెయ్యి విరిగిన విషయం తెలుసుకున్న మంత్రి గురువారం మల్లన్న పేట గ్రామంలో గోవర్ధన్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. మల్లన్న పేట గ్రామానికి చెందిన భీమ రాజమల్లు ఇటీవల మరణించగా మంత్రి లక్ష్మణ్ రాజమల్లు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గొల్లపెల్లి మండలం వెంగళపూర్ గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడగా మంత్రి లక్ష్మణ్ కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట గొల్లపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపల్లి గంగన్న, నిశాంత్ రెడ్డి, బుచ్చిరెడ్డి, గొల్లపెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్, వైస్ చైర్మన్ రాజిరెడ్డి తో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సేవాలాల్ సప్త పూజ లో భోగ్ భశీడారో కార్యక్రమంలో డాక్టర్లు, టీచర్లు

**నర్సంపేట 17 సెప్టెంబర్ (ప్రజా తీర్పు న్యూస్ ప్రతినిధి ):**

నర్సంపేట: మాదన్నపేట రోడ్‌లోని సేవాలాల్ మహారాజ్ ఆలయం సమీపంలో గోర్ సిక్వాడీ, గోర్ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల సేవాలాల్ సప్త పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈరోజు నిర్వహించిన పూజ కార్యక్రమానికి డాక్టర్ ఉదయ్ సింగ్, డాక్టర్ రాంచంద్ నాయక్, డాక్టర్ యాకుబ్ నాయక్, టీచర్ జేత్రం నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సేవాలాల్ మహారాజ్‌ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించి, సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో గోర్ బంజారా సమాజానికి చెందిన పలువురు నాయకులు, యువత, మహిళలు, భక్తులు పాల్గొన్నారు. సేవాలాల్ సప్త సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు భోగ్ బండారో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గోర్ బంజారా కుటుంబాలు పెద్ద సంఖ్యలో హాజరై సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోర్ గావణ్య బోడ కిషన్, సోప్తి గుగులోతు సుధాకర్, వరంగల్ జిల్లా గోర్ సేన అధ్యక్షుడు భూక్యా మత్రు, ఉపాధ్యక్షుడు లింగన్న, ప్రధాన కార్యదర్శి భూక్యా వెంకన్న రాథోడ్, బానోత్ సురేష్, బోడ సురేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.



## విశ్వకర్మ జయంతి సందర్భంగా క్యాన్సర్ రోగులకు పండ్ల పంపిణీ

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ సెప్టెంబర్ 17 )**

విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో గురువారం చెల్మడ ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, బొమ్మకల్, కరీంనగర్ లో క్యాన్సర్ రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని క్యాన్సర్ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులకు తాజా పండ్లను పంపిణీ చేసి, వారికి ఆత్మీయత, ధైర్యం మరియు మానవతా సహకారాన్ని అందించారు. అనంతరం రోగుల సేవలో నిరంతరం కృషి చేస్తున్న వైద్యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సింగమరాజు మ్యాడం శివకాంత్ పటేల్ బట్టు వినోద్ పటేల్ మెతుకు కృష్ణ చైతన్య ఐత సూరజ్ కోల అన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వైద్య సేవలకు గుర్తింపుగా డా. ఎజిలరసి రవీంద్రన్ పెద్ది రజిత, డాక్టర్ ప్రశాంత్ కుమార్ లను సన్మానించారు.క్యాన్సర్ రోగులకు పండ్ల పంపిణీ ద్వారా వారికి మానసికంగా ధైర్యాన్ని అందించడంతో పాటు సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశ్యమని పేర్కొన్నారు.



## రంగధాముని పల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )సెప్టెంబర్ 17**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని రంగదాముని పల్లి. గ్రామపంచాయతీ దగ్గర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా. రంగధాముని పల్లి. గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు గురువారం సర్పంచ్ జేల్లా అఖిల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగినది అదేవిధంగా ప్రాథమిక పాఠశాల లో స్కూలు పిల్లలకు పారిశుధ్యం గురించి పొడి చెత్త తడిసెత్తా వేరు చేసే దాని గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో . సర్పంచ్ జేల్లా అఖిల అనిల్ కుమార్.ఉప సర్పంచ్. ఎనగందుల శ్రీనివాస్. వార్డ్ సభ్యులు.పంచాయతీ కార్యదర్శి స్రవంతి, అంగన్వాడి టీచర్లు కే రమా. రాజేశ్వరి. ఏఎన్ఎం చిలుకమ్మ. ఆశ వర్కర్లు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు కావాల్సింది స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయమే

**హుస్నాబాద్ సెప్టెంబర్ 17 రవీందర్ ప్రజా తీర్పు**



పేదలకు కావాల్సింది స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయమే అని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజల హక్కులు, సంక్షేమం కోసం ఉద్యమాలను కొనసాగిస్తామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎంపీపీ గడిపె మల్లేశ్ అన్నారు. రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. నిజాం పాలనలో వెట్టిచాకిరీ, బానిసత్వానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటం చేశారని తెలిపారు. రైతులు, కూలీల హక్కుల కోసం సాగిన ఉద్యమంలో పలువురు కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం పేదలకు పూర్తిస్థాయిలో అందాల్సిన అవసరం ఉందని మల్లేశ్ అన్నారు. దేశ సంపద, వనరుల పంపిణీ విషయంలో అసమానతలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. యువత, ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్, సీపీఐ మండల నాయకులు పిట్టల మెగిలయ్య, అయిలేని మల్లారెడ్డి, మహ్మద్ అంకుశవలి, అయిలేని వెంకటకిష్టారెడ్డి, ఎండీ అక్బర్, అయిలేని నర్సిరెడ్డి, జంగ విజయ, దొంతరవేని రాజవ్వ, దొంతరవేని రజిత పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020